





# విజయభాను








విశాఖపట్నం, శుక్రవారం 22-06-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 270 పేజీలు : 8 వెల : 1 రూపాయి







# ఆరోగ్య యోగ

## యోగాభ్యాసంతో బతుకుకు దిశానిర్దేశం
## చతుర్ధ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

అమరావతి : భారతీయ జీవన శైలిలో యోగా ఒక అంతర్భాగమని ఆనాదిగా మన పూర్వీకులు మనకు అందించిన వారసత్వ సంపదను భావితరాలకు అందించాల్సిన ఆశ్యకత మనపై ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు.

గురువారం ముఖ్యమంత్రి నివాస ప్రాంగణంలో గల గ్రీవెన్స్ హాల్‌లో చతుర్ధ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి సూర్య భగవానుడికి పూలమాలలు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ యోగాను మనందరం ఒక గంటపాటు ప్రశాంత వాతావరణంలో ఆచరించగలిగామని, ఈ గంట సమయం ఎలా గడచిందో తెలియకుండా జరిగిపోయిందన్నారు. శరీరం, మనసుతో పరిసరాలలో ప్రశాంత వాతావరణాన్ని సృష్టించగలిగామన్నారు. యోగా మన వారసత్వ సంపదని యోగాని మన పెద్దలు ఎక్కడికక్కడ ఆచరించారన్నారు. మన చరిత్ర పుటల్లో ఎప్పటి నుంచో యోగా ఉందన్నారు. మనిషికి కావాల్సింది ఆరోగ్యం, ఆనందమని అవి యోగాతోనే సాధ్యమన్నారు. నేడు వాటిని మరచి మనిషి డబ్బు కోసం వెంటపడే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. డబ్బు బ్రతకటానికి అవసరమే కాని అంతకన్నా మనిషికి కావాల్సింది ఆరోగ్యం, ఆనందమని తెలిపారు. ఇవి ఉంటేనే ఆరోగ్యం, ఆనందం వంటి వాటిని ఆస్వాదించగలుగుతామన్నారు. మనకు హ్యాపీనెస్ లేకపోతే ఏమి కోల్పోతున్నామో మనం తెలుసుకోవాలన్నారు. యోగా అనేది తరువాయి 2లో..

# ముఖ్యమంత్రితో విభేదం లేదు

## మంత్రి గంటా
## మధ్యేమార్గం నడిపిన హెూం మినిస్టర్ చినరాజప్ప

విశాఖపట్నం: గత కొద్ది రోజులుగా మంత్రి గంటా శ్రీనివాసరావు పార్టీ పట్ల అలకబూనిన సంగతి తెలిసిందే. పార్టీ కార్యక్రమాలను సైతం పక్కనపెట్టేయడంతో పత్రికలు, టీవీ చానెళ్లు, సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వార్తలు వచ్చాయి. అంతేకాదు విశాఖలో సీఎం చంద్రబాబు పర్యటనలో ఆయన ఉంటారా..? ఉండరా..? అనే విషయాలపై సైతం క్లారిటీ రాని పరిస్థితి నెలకొంది. దీంతో విశాఖ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్పను.. సీఎం చంద్రబాబు రంగంలోకి దింపి రాయబారం నడిపారు. సుధీర్ఘ చర్చల అనంతరం మంత్రి గంటా అలక వీడారు.! ఈ సందర్భంగా.. హెల్త్ ఫెస్టివల్ సమావేశంలో తరువాయి 2లో..

## అమృత వేలీతో
# ఆరోగ్య పరిరక్షణ

- సాయిప్రియా రిసార్ట్స్‌కు చేరుకున్న ముఖ్యమంత్రి
- అమృతవేలీలో ప్రకృతి వైద్య చికిత్స, పంచకర్మ, స్పా
- బాలసురక్ష వాహనాలు, ఆర్‌బిఎస్‌కె ప్రారంభం
- ఆస్ట్రేలియా సాంకేతిక పరిజ్ఞానంతో అంటువ్యాధుల నియంత్రణ
- ఆయుష్మాన్ భారత్ అమలుకు కేంద్రంతో ఒప్పందం
- 40 ఇ-సబ్‌సెంటర్లు, 14 డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు



విశాఖపట్నం: ఆరోగ్య ఆవిష్కరణలకు గమ్యం రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. గురువారం విశాఖ నగరంలో నిర్వహించిన హెల్త్ ఫెస్టివల్‌ను జ్యోతిప్రజ్వలనతో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ అమలుకు కేంద్రంతో ఒప్పందం కుదుర్చుకున్న తొలి దక్షిణ భారతదేశం ఆంధ్రప్రదేశ్ అని అన్నారు. సమాచార, తరువాయి 7లో..

## స్కూళ్లకు సెలవుల పొడిగింపు

అమరావతి: రాష్ట్రంలో నమోదైన అధిక ఉష్ణోగ్రతలు కారణంగా సెలవుల్ని మరో రెండు రోజులు పెంచుతూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపిన విషయం తెలిసిందే. అయితే, అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఈ సెలవుల్ని శనివారం వరకు పొడిగించారు. ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలలు సైతం విద్యార్థులకు సెలవులు ఇవ్వాల్సిందేనని తెలిపారు. సోమవారం నుంచి పాఠశాలలు యథావిధిగా నడుస్తాయన్నారు. తెలుగు రాష్ట్రాల్లో సాధారణంగా రుతుపవనాలు కొనసాగు తున్నాయి. ఒకటి, రెండు రోజుల్లో రుతుపవనాలు చురుగ్గా కదిలే అవకాశముంది. దీంతో రానున్న రెండు రోజుల్లో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది.













# సంతకాల వంతెనను ప్రారంభించాలి

## వైకాపా నేతల ధర్నా




విజయనగరం : సంతకాల వంతెన నిర్మాణం పూర్తయి నెలలు గడచినా ప్రారంభానికి నోచుకోకపోవడం వల్ల ఎక్కడైనా లోపం ఉందా ఏమైనా లొసుగులు ఉన్నాయా అని శాసనమండలి సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర కన్వీనర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రశ్నించారు. గురువారం విజయనగరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతకాల బ్రిడ్జీ ప్రారంభానికి నోచుకోకపోవడానికి నిరసనగా ఆర్కే గెస్ట్‌హౌస్, మయూరి జంక్షన్, ఎత్తు బ్రిడ్జీ మీదుగా సంతకాల వంతెన వరకూ పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా చేరుకుని ప్రభుత్వ వైఫల్యం, అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోలగట్ల మాట్లాడుతూ లోపాలుంటే సరిదిద్దాలని, లొసుగులు ఉంటే ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు, ప్రజాప్రతినిధులు విడనాడాలన్నారు. 13 కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మాణం చేసుకున్న సంతకాల బ్రిడ్జీ నేటికి ప్రజా వినియోగంలోకి రాకపోవడం వల్ల ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. బ్రిడ్జీ నిర్మాణం పూర్తయి నెలలు గడచినా ప్రజా వినియోగంలోకి తేవడానికి అధికారులు, ప్రజాప్రతినిధులకు బాధ్యత లేదా అని ప్రశ్నించారు. స్థానిక అధికార పార్టీ, జిల్లా పార్టీ నాయకులు ఈ బ్రిడ్జీ విషయంలో గొప్పలు చెప్పుకుని అండర్‌గ్రౌండ్ నిర్మాణం కూడా చేపడతామని చెప్పిన మాటలు గాలికి వదిలేసారు అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అవినీతి, అక్రమాలకు నిలయంగా మారిందన్నారు. సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు, జాతీయ రహదారుల అధికారులు గత రెండు రోజుల చరవాణిలను ఎందుకు నిలుపుదల చేశారని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధిగా ప్రతిపక్ష పార్టీగా ప్రజల తరపున తాము ప్రశ్నిస్తున్నమన్నారు. ఇంకా 9 నెలలు అధికారంలో ఉంటామన్న సంగతి ప్రజా ప్రతినిధులు తెలుసుకుని కళ్లు తెరవాలన్నారు. ప్రజల రాజన్న రాజ్యం రావాలని కోరుకుంటున్నారని, వైఎస్ పరిపాలన మళ్లి జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యం అని అన్నారు. బ్రిడ్జీ సమస్యపై స్పందించని ఆర్ అండ్ బి అధికారులు, జాతీయ రహదారుల అధికారులపై తగు విచారణ చేపట్టాలని డిఎస్పీకి లిఖితపూర్వక ఫిర్యాదు కోలగట్ల అందజేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు బ్రిడ్జీని వెంటనే ప్రజా వినియోగంలోకి తేవాలని కోరుతూ సంతకాలు చేశారు. విజయనగరం నియోజకవర్గ నగర, మండల పార్టీ అధ్యక్షులు ఆశపు వేణు, నడిపేన శ్రీనివాసరావు, సీనియర్ కౌన్సిలర్ ఎస్.వి.వి.రాజేష్, మామిడి అప్పలనాయుడు, యువజన విభాగ నాయకులు జి.ఈశ్వర్ కౌశిక్, అల్లు చాణక్య, జి.వి.రంగారావు, మైనార్టీ నాయకులు మునిర్, మహిలా విభాగ నేత ప్రసన్న మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ కౌన్సిలర్ రాంపండు, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు సంగంరెడ్డి బంగారునాయుడు, రాష్ట్ర ఐటి విభాగం కార్యదర్శి కడియాల రామకృష్ణ, రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి బొద్దన అప్పారావు, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి కంటుభుక్త తవిట్‌రాజు, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు బాలబ్రహ్మారెడ్డి, జిల్లా పార్టీ విభాగం అధ్యక్షులు షకీల్, జిల్ల పట్టణ పార్టీ నాయకులు నారాయణరావు, కనకల ప్రసాద్, కనకల కృష్ణ, రెడ్డి గురుమూర్తి, తట్రాజు కృష్ణ, మారోజు శ్రీను, హర్ష రాజు, మజ్జి త్రినాధ్, పట్నాన పైడిరాజు, పొట్నూరు శ్రీను, గాదం మురళి, జాడే తులసిరావు, గొట్టిముక్కల మురళి, కెల్ల త్రినాధ్, భోగి రమణ, నామాల సర్వేశ్వరరావు, పిళ్ల వేణు, తాడ్డి సురేష్, ఆవాల కుమార్, అనిల్, ప్రసాద్, ద్వాదశి వేణు, డొక్కడ పద్మావతి, వర్రి పద్మ పాల్గొన్నారు.



# ఘనంగా యోగా దినోత్సవం



అనకాపల్లి : పట్టణంలో అంతర్జాతీయ నాల్గవ యోగా దినోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ప్రదర్శనలు, ప్రసంగాలు, యోగా ప్రాముఖ్యతను తెలియజేసే సదస్సులను పలు చోట్ల స్వచ్ఛంద సంస్థలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన పలు కార్యక్రమాలలో అనకాపల్లి ఆర్డీవో సూర్యకళ, డాక్టర్ సత్యవతితో పాటు పలువురు యోగా నిపుణులు పాల్గొని సదస్సులకు హాజరైన వారిని ఉద్దేశించి ప్రసంగించారు. యోగా, ద్యానం, ప్రాణాయామాలు వలన మనిషి శరీరంలో అంతర్గతంగా ఉన్న కుండలీని శక్తిని తట్టి లేపి, పునర్‌ఉత్తేజాన్ని, కలిగిస్తాయని ఫలితంగా మనిషి మానవత్వం పరిమళించే మంచి సద్గుణాలు కలిగిన మనిషిలా తయారవుతారని పేర్కొన్నారు. యోగా డే పురస్కరించుకుని, స్థానిక అబ్దుల్ కలాం సేవా సంస్థ, ఎఎంఎఎల్ కళాశాల, బ్రహ్మకుమారి ఈశ్వరి విద్యాలయం ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు యోగా ఆశనాలపై అవగాహన కల్పించారు. పలుచోట్ల యోగా గురువును సత్కరించారు. యోగా పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేసారు. శారీరక ఆరోగ్యానికి యోగాశనాలని, మానసిక ఆరోగ్యానికి ప్రాణామాయం, ద్యానాన్ని యోగాశానలలోని ప్రతీ ఆశనం, సంపూర్ణ ఆరోగ్యానికి, సహకరించేందనని వక్తలు పేర్కొన్నారు. శరీరంలోని ఏదో ఒక భాగాన్ని లక్ష్యంగా చేసుకుని, నాశనం చేసే రోగాలను తరిమికొట్టేందుకు యోగా ఉపయోగపడుతుందన్నారు. డాక్టర్లు కూడా, తమ దగ్గరికి వచ్చే రోగులకు మందులు ఇస్తూ ప్రత్యామ్నాయంగా యోగా కూడా చేయమని, చెపుతున్నామన్నారు. పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకుంటూ కంటి నిండా నిద్రపోతూ రోజు ఉదయం సూర్య నమస్కారాలు, భుజంగాశనం, ఉష్ణాశనం, దనురాశనం క్రమం తప్పకుండా, చేస్తే శరీరానికి కొత్త ఉత్సాహం వస్తుందన్నారు. యోగా, ధ్యానం, ప్రాణామాయం చేయడం వలన దీర్ఘకాలంలో మనిషి, మానసిక స్థితిలో ఆలోచనలో దయా గుణం వికసిస్తూ జయపజయాలు, ఆనందం, దుఖ్ఖాలను సమానంగా స్వీకరించే స్దితి ప్రజ్ఞ వస్తుందన్నారు. ఈసందర్భంగా అనేక మంది విద్యార్థిని, విద్యార్థులకు ఎన్నో ఏళ్లుగా, యోగా సాధకులుగా పేరుతెచ్చుకున్న యోగా గురువు ఎం. నగేష్‌ను ఘనంగా సత్కరించి, షీల్డును బహుకరించారు. అలాగే న్యూకోలనీ రోటరీ కళ్యాణ మండపం లో యోగా సాధకులు నగేష్ ఆధ్వర్యంలో నడుపబడుచున్న, యోగా సెంటర్‌లో యోగా డే సందర్భంగా యోగా శిక్షకులతో ప్రత్యేక యోగా ఆశనాలు నిర్వహించారు. అలాగే మళ్లవరపు వారి వీధిలో గల జీవిఎంసీ జార్జ్ స్పెషల్ స్కూలులో అంగన్వాడీ ప్రాజెక్టు అధికారి పి.వో రత్నకుమారి ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు యోగా అభ్యాసాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలుసంస్థల ప్రతినిధులతోపాటు, ఎఎంఎల్ కళాశాల జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ జయబాబు, రామచంద్రమిషన్‌కు చెందిన మంగయ్య, అద్యాపకులు మూర్తి, జగదీశ్వరరావు, ఎన్‌సిసి విద్యార్థులు, అబ్దుల్ కలాం సేవా సంస్థ వ్యవస్థాపకులు ఆళ్ల ప్రవీణ్ కుమార్, జగన్ ఫిట్‌నెస్ సెంటర్ నిర్వాహకులు పిళ్లా అజయ్ సేవా సంస్థ సభ్యులు ఆడారి కుమార్, కర్రి భరత్ పాత్రుపల్లి వీరుయాదవ్ దాడి రవికుమార్, కిషోర్, విద్యార్దిని, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పోరేషన్ ఋణాలకు లబ్దిదారుల ఎంపిక

ఆలమూరు : ఆలమూరు మండల పరిధిలోని 14 గ్రామాలకు చెందిన వివిధ కార్పోరేషన్ ఋణాలు ఎంపికకు సంబంధించి స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం ఆలమూరులోని ఆంధ్రాబ్యాంక్, ఇండియన్ బ్యాంక్, నర్సిపూడి గోదావరి గ్రామీణ బ్యాంక్, పెదపళ్ల బ్యాంక్ ఆఫ్ బరోడా వారు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపిడిఓ ఎమ్.వి.రమణారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఇంటర్వ్యూలలో కాపు కార్పోరేషన్‌కు 976 మంది, బి.సి. కార్పోరేషన్‌కు 566 మంది, ఎస్.సి. కార్పోరేషన్ 343, మైనార్టీస్‌కు 36మంది, క్రిస్టియన్ మైనార్టీస్‌కు ఇద్దరు, ఈబిసికి ముగ్గరు అభ్యర్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్తపల్లి ధనలక్ష్మి, జెడ్‌పిటిసి దండంగి మమత, సూపరింటెండెంట్ టి.వి.సురేంద్రరెడ్డి, సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షులు కొత్తూరి వీరన్ననాయుడు, సెలక్షన్ కమిటీ సభ్యులు, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ పేదల కుటుంబ ఆదాయం పెంపు లక్ష్యంగా

## రుణాలు మంజూరు : మెప్మా పిడి జ్యోతి



తిరుపతి: పేద కుటుంబాల నెలసరి ఆదాయం పది వేల రూపాయల లక్ష్యంగా మెప్మా ఎం.ఇ.సి.సి.లు రుణాలు అందించాలని మెప్మా పి డి ఏ. జ్యోతి అన్నారు. గురువారం ఉదయం స్థానిక బైరగిపట్టేడ లోని మెప్మా కార్యాలయంలో మైక్రో ఎంటర్ ప్రేన్యూర్ కమ్యూనిటీ కన్సల్టెంట్స్ (ఎం.ఇ.సి.సి) సమావేశం ఏర్పాటు చేసి పథకాల అమలు సమీక్షించారు. ఈ సందర్భంగా పి డి మాట్లాడుతూ అర్హత గల వెనుకబడిన తరగతుల కులవృత్తుల వారికీ ఆదరణ -2 పథకం అందించడానికి నమోదు చేపట్టాలని అన్నారు. జిల్లాలో లక్ష్యం 19,453 యూనిట్లు గా వుందని అన్నారు. ప్రతి కుటుంబ ఆదాయం నెలకు పది వేలు వుండాలని ప్రభుత్వం నిర్దేశించినదని ఆ మేరకు రుణాల పంపిణీ చేపట్టాలని అన్నారు. ఆదరణ 2 పథకంలో మెప్మా ఎం.ఇ.సి.సి. లు 600 మంది అర్హత గల అబ్దిదారులను నమోదు చేయించాలని అన్నారు. ఎస్.హెచ్.జి.లకు ఎస్.బి.జి.లకు ముద్ర రుణాలు ఇప్పించాలని సూచించారు. పట్టణ జీవనోపాదుల కేంద్రం లో కాల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని గృహ అవసరాల వృత్తి పనివారు అందుబాటులో ఉంటారని, నివాసాల నుండి కాల్ వచ్చిన వెంటనే ఆ ఇంటిలో కావలసిన వైరింగ్, ఏ.సి, ఫ్యాన్లు రిపేరు, పంబ్లింగ్ పనులు వంటివి తక్కువ ఖర్చుతో అందుబాటులోకి రానున్నదని అన్నారు. ఇందుకోసం మెకానిక్స్ ను నమోదు చేసుకుని శిక్షణ ఇవ్వడం జరుగుతుందని త్వరలో అందుబాటులోకి తీసుకురానున్నామని తెలిపారు. జనిరిక్ మందుల నిర్వహణ వంటివి పేదలకు అవగాహనా కల్పించడం వంటివి చేపట్టాలని అన్నారు. ఈ సమావేశం లో మెప్మా సిబ్బంది గోపి, కాటమ రాజు, మహేష్, ఎం ఇ సి సి లు పాల్గొన్నారు.

## సి.ఎఫ్.ఎమ్.ఎస్. పై అవగాహన సదస్సు

ఆలమూరు : స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో గురువారం ఎస్.టి.ఓ. రంగారావు ఆధ్వర్యంలో సి.ఎఫ్.ఎమ్.ఎస్.పై అవగాహన సదస్సు నిర్వహించారు. దీనిపై ఎస్.టి.ఓ. పలు సూచనలు, సాంకేతికంగా వినియోగించుకునే విధానం తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్.డి.ఓ. ఎమ్.వి.రమణారావు, ఎంపిపి కొత్తపల్లి ధనలక్ష్మి, జెడ్‌పిటిసి దండంగి మమత, ఈఓపిఆర్‌డి పి.బొజ్జిరాజు, పలువురు సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంటే అంత భయమెందుకు?

### *ఏపీకి నమ్మకద్రోహంపై వివరించండి*

### *ఐటీ మంత్రి లోకేశ్*

చిత్తూరు: హేతుబద్ధత లేకుండా చేసిన విభజనతో నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకోకుండా నాలుగేళ్ల పాటు కేంద్ర ప్రభుత్వం ఇదిగో.. అదిగో అంటూ నమ్మకద్రోహం చేసిందని ఏపీ పురపాలక, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. చట్ట ప్రకారం రాష్ట్రానికి ఇవ్వాల్సినవి ఇవ్వకుండా తాత్సారం చేస్తోన్న ప్రధాని నరేంద్ర మోదీ గురించి వైకాపా అధినేత జగన్, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఒక్క మాటా మాట్లాడటం లేదని మండిపడ్డారు. మోదీపై ఆరోపణలు చేస్తే తాను జైలుకు వెళ్లాల్సి వస్తుందని జగన్ భయపడుతున్నారని ఆరోపించారు. గురువారం లోకేశ్ చిత్తూరు జిల్లాలోని శాంతిపురం మండలం తుమ్మిశిలో పర్యటించారు. ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ భవన సముదాయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. జగన్ పేరు మారిందని, ఇప్పుడాయన జగన్ మోదీ రెడ్డి అని వ్యాఖ్యానించారు. ఎన్ని కుట్రలు చేసినా 2019లో 25 పార్లమెంట్ సీట్లు గెలిచి రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధిస్తామని ధీమా వ్యక్తంచేశారు. సీఎం చంద్రబాబు కృషివల్లే కియా లాంటి పరిశ్రమలు, ఐటీ సంస్థలు రాష్ట్రానికి వచ్చాయన్నారు. ఎలక్ట్రానిక్స్ రంగంలో ఫాక్స్‌కాన్, సెల్‌కాన్, కార్బన్, డిక్సన్ వంటి సంస్థలు వచ్చాయన్నారు. త్వరలోనే రిలయన్స్ కూడా రాష్ట్రానికి రాబోతోందన్నారు. తుమ్మిశి పారిశ్రామిక శిక్షణ కేంద్రంలో అద్భుతమైన అవకాశాలు ఉన్నాయన్నారు. నిరుద్యోగ యువతకు త్వరలోనే రూ.1000 చొప్పున నిరుద్యోగ భృతి చెల్లిస్తామని లోకేశ్ తెలిపారు.

మొదటి పేజీ తరువాయి



## ఆరోగ్య యోగ

శరీరం, మనసును నియంత్రించటంలో ముఖ్యపాత్ర వహిస్తుందన్నారు. కర్మ చేయడమనేది జీవరాసులలో ఒక భాగమని, కర్మ చేసేటప్పుడు టెన్షన్ ఉంటుందని, దానికి కుటుంబ వ్యవస్థ, సమాజ పరిస్థితులు ఉంటాయని వాటికి పరిష్కారం యోగాతో లభిస్తుందన్నారు. టెక్నాలజీ అభివృద్ధితో రోబోలు వచ్చినా అవి మనిషికి రిప్లేస్ కాలేవన్నారు. మనిషి ప్రశాంతంగా బ్రతకటానికి యోగా ఒక సాధనంగా ఉపయోగపడటమే కాకుండా మానసిక ఉల్లాసానికి తోడ్పడుతుందని దానివల్ల శరీరానికి ఒక ఎక్స్‌ర్‌సైజ్‌గా ఉపయోగపడుతుందన్నారు. కుల, మత, ప్రాంత, వయో భేధం లేకుండా అందరూ 'యోగా'ను ఆచరించడం ద్వారా తాము చేసే పనిలో ఏకాగ్రత పెరిగి వత్తిడి తగ్గుతుందన్నారు. అందుబాటులోకి వస్తున్న సాంకేతిక పరిజ్ఞానంతో ప్రజలు ఎలా ఉపయోగించుకుంటే టెక్నాలజీ అలా ఉపయోగపడుతుందన్నారు. మొదట్లో సాంకేతికంగా రాష్ట్రం వెనుకబడకూడదని టెక్నాలజీని నేనే ప్రోత్సహించానన్నారు. ఇటీవల కాలంలో ప్రజలకు ఎక్కువగా శారీరక వ్యాధుల కంటే మెదడు సంబంధంమైన వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయన్నారు.

కుటంబంలో, సమాజంలో యోగా సాధనతో ఉత్తమ ఫలితాలు సాధించటానికి వీలు ఏర్పడతుందన్నారు. మనం ప్రకృతితో మమేకం అయి ప్రకృతిని ఆరాదించాలని అలాకాకుండా ప్రకృతిని దుర్వినియోగం చేస్తే చెడు ఫలితాలు వస్తాయన్నారు. నీటిని, వాతావరణాన్ని బావితరాలకు అందించాల్సిన అవసరం ప్రజలందరిపై ఉందన్నారు. గతంలో చెరువుల్లో నీటిని తాగి ఆరోగ్యంగా ఉండేవాళ్లమని ఇప్పుడు ప్యూరీఫైడ్ నీటిని తాగాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. పీల్చే గాలిలో ఆక్సిజన్ శాతం ఎక్కువగా ఉంటే ఆరోగ్యంగా ఉంటామన్నారు. కార్బన్‌డయాక్సైడ్ శాతం ఎక్కువగా ఉంటే అనారోగ్యాల పాలు అవుతామని, దీనివల్ల మనిషికి అనేక సమస్యలు వస్తాయన్నారు. ఒకప్పుడు విద్యుత్ ఉత్పత్తి ధర్మల్, ఆటమిక్, గ్యాస్ నుంచి వచ్చేదని ఇప్పుడు సూర్యరశ్మి, గాలి, సముద్రపు అలల నుంచి విద్యుత్ ఉత్పత్తి వస్తుందన్నారు. యోగాతో మంచి నడవడిని, తద్వారా మంచిని వృద్ధిచేసే లక్షణం వస్తుందన్నారు. ఇప్పటికే యోగా అచరించడం ప్రారంభించినవారు దాన్ని కొనసాగించాలని, ఇతరులు దీన్ని ప్రారంభించాలన్నారు. విలువలతో కూడిన జీవన విధానం భారతీయుల సొంతమని, ప్రపంచదేశాల్లో కుటుంబ వ్యవస్థవున్న ఏకైక దేశం భారతదేశమేనన్నారు.

కేవలం సంపద వున్నంత మాత్రాన అగ్రస్థానానికి చేరుకోలేమని మనిషికి ఆరోగ్యకరమైన జీవితం, జీవనం ఎంతో ముఖ్యమని అన్నారు. కుటుంబ వ్యవస్థ, విలువలతో కూడిన జీవన విధానం వల్లనే సమాజంలో అన్ని వర్గాలవారికి సమగ్ర భద్రత కలుగుతుందన్నారు. పరిపాలనలో అనుకూల (పాజిటివ్) మనస్తత్వంతో పనిచేసేందుకు యోగా తోడ్పడుతుందన్నారు. శరీరం, మనసు ప్రశాంతంగా ఉండేందుకు యోగా ఒక సాధనం లాగా ఉపకరిస్తుందని , యోగా కు మరింత ప్రాచూర్యం తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జీవితంలో ఆనందంగా, ఆరోగ్యంగా ఎలా గడపాలో తెలిపే విశిష్టత యోగాలోనే ఉందన్నారు. యోగా తోనే జీవితంలో ఒక క్రమశిక్షణతో కూడిన జీవన శైలి సాధ్యమవుతుందని యోగాను మరింతగా ప్రజలలోకి తీసుకు వెళ్లేలాగ చర్యలు తీసుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. ప్రకృతిలో మనం ఒక భాగమని ఆ ప్రకృతిని కాపాడుకుంటే అది మనల్ని కాపాడుతుందన్నారు.

చతుర్ధ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా శిక్షకులు డాక్టర్ పద్మజ ఆధ్వర్యంలో ఆసనాలు వేయించడం జరిగింది. తొలుత ప్రార్థనా గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్ప ప్రతిజ్ఞ చేయించడంతో కార్యక్రమం ముగిసింది. అంతర్జాతీయ వేదికలపై జ్యోష్ణవి యోగా పోటీలలో 5 బంగారు పతకాలు సాధించినందుకు ముఖ్యమంత్రి శాలువాతో సత్కరించి, మెమెంటో అందించారు. ఆయుష్ జర్నల్‌ను, యోగా సైన్స్ ఆఫ్ హ్యూమన్ లైఫ్, పతంజలి యోగా సూత్రాలు పుస్తకాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

చతుర్ధ అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, ప్రత్తిపాటి పుల్లారావు, ఎమ్మెల్సీ రామకృష్ణ, ఆయుష్ కమీషనర్ పీఏ శోభ, ఆయుష్ శాఖ అడిషనల్ డైరెక్టర్ డా.ఏ.పురుషోత్తం, ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్, ఆయుష్ అధికారులు, విద్యార్థులు , విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రితో విభేదం లేదు

భాగంగా మంత్రి గంటాను సీఎం పిలిపించారు. విందుకు రావాలని మంత్రి గంటాను చంద్రబాబు ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా సీఎం- గంటా మధ్య కీలక చర్చ జరిగింది. పార్టీ పట్ల అలకబూనడానికి కారణాలేంటి..? అసంతృప్తికి గల కారణాలన్నీ నిశితంగా వివరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన గంటా.. గత కొద్దిరోజులుగా జరిగిన పరిణామాలన్నీ సీఎం చంద్రబాబుకు వివరించానన్నారు. తన సమస్యలన్నీ సీఎం సామారస్యంగా విన్నారని చెప్పుకొచ్చారు. నాతో విడిగా మాట్లాడు అని చంద్రబాబు తనతో చెప్పారని మంత్రి గంటా తెలిపారు. మొత్తానికి చూస్తే కొన్ని రోజులుగా నెలకొన్న విశాఖ టీడీపీలో నెలకొన్న విభేదాలకు ఫుల్‌స్టాప్ పడినట్లైంది.

మంత్రి గంటా శ్రీనివాసరావు వచ్చే ఎన్నికల్లోనూ భీమిలి నియోజకవర్గం నుంచే పోటీ చేస్తారని ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. ఇటీవల పార్టీ చేసిన సర్వేలో భీమిలిలో గంటాకు ప్రతికూల పరిస్థితులు ఉన్నాయని రావడంతో ఆయన మనస్తాపం చెందారని తెలిపారు. పనిచేసే మంత్రిపై ఇలాంటి సర్వే రావడం దురదృష్టకరమని.. వచ్చే ఎన్నికల్లో గంటా భీమిలి నుంచి మరోసారి పోటీ చేసి గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

పార్టీ తీరుపై కొద్దిరోజులుగా అసంతృప్తిగా ఉన్న గంటా శ్రీనివాసరావు రెండ్రోజుల క్రితం జరిగిన మంత్రివర్గ సమావేశానికి డుమ్మా కొట్టిన సంగతి తెలిసిందే. పార్టీ నేతలకు సైతం ఆయన దూరంగా మెలుగుతున్నారు. దీంతో ఆయన పార్టీ మారనున్నారన్న ప్రచారం ఊపందుకుంది. ఈ పరిణామాల నేపథ్యంలో గంటాను బుజ్జగించేందుకు విశాఖ ఇన్‌ఛార్జి మంత్రి నిమ్మకాయల చినరాజప్ప రంగంలోకి దిగారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం విశాఖ పర్యటించిన నేపథ్యంలో గంటా ఇంటికి ఆయన వెళ్లారు. చినరాజప్ప వెంట యలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, గాజువాక ఎమ్మెల్యే పళ్ళ శ్రీనివాస్, విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేశ్‌కుమార్ తదితరులు గంటా ఇంటికి వచ్చారు. అదే సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో గంటా ఫోన్‌లో మాట్లాడారు. కాసేపటి తర్వాత గంటా శ్రీనివాసరావు, చినరాజప్ప సంయుక్తంగా మీడియా సమావేశంలో పాల్గొన్నారు. సర్వే కారణంగానే గంటా మనస్తాపం చెందారని.. వచ్చే ఎన్నికల్లోనూ ఆయన భీమిలి నుంచే పోటీ చేస్తారని చినరాజప్ప తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనలోనూ ఆయన పాల్గొంటారని పేర్కొన్నారు.

అన్ని విషయాలూ హోంమంత్రికి చెప్పా

విశాఖ జిల్లాలో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు భోజన విరామ సమయంలో మంత్రి గంటా శ్రీనివాసరావుతో ప్రత్యేకంగా మాట్లాడారు. సాయి ప్రియ రిసార్ట్స్‌లోని విడిది వాహనంలో ఇద్దరూ కలిసి భోజనం చేశారు. అనంతరం గంటా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ.. విమానాశ్రయ వేళలు, రహదారి టోల్ ఛార్జీల పెంపుపై సాయంత్రం సీఎం సమీక్షిస్తారని మంత్రి గంటా వెల్లడించారు. తనకు బాధ కల్గించిన అంశాలను జిల్లా ఇంఛార్జి మంత్రి, హోంశాఖ మంత్రి చినరాజప్పకు చెప్పానని గంటా తెలిపారు. సీఎం పర్యటనలో పాల్గొనాలని చినరాజప్ప కోరారని, అందుకే తాను పాల్గొన్నానన్నారు.

పార్టీ తీరుపై కొద్దిరోజులుగా అసంతృప్తిగా ఉన్న గంటా శ్రీనివాసరావు రెండ్రోజుల క్రితం జరిగిన మంత్రివర్గ సమావేశానికి డుమ్మా కొట్టడం చర్చనీయాంశంగా మారింది. పార్టీ నేతలకు సైతం ఆయన దూరంగా మెలుగుతున్నారు. దీంతో ఆయన పార్టీ మారనున్నారన్న ప్రచారం ఊపందుకుంది. ఈ పరిణామాల నేపథ్యంలో గంటాను బుజ్జగించేందుకు విశాఖ ఇన్‌ఛార్జి మంత్రి నిమ్మకాయల చినరాజప్ప రంగంలోకి దిగారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ రోజు విశాఖ పర్యటించనున్న నేపథ్యంలో గంటా ఇంటికి ఆయన వెళ్లిన విషయం తెలిసిందే.

# యోగా - ఒక ఆరోగ్య అవసరం

ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలో నాల్గవ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

ముఖ్య అతిథిగా డా. ఆర్. తులసిరావు, సహాయ ఆచార్యులు, యోగా శాఖ, ఆంధ్రా యూనివర్సిటి

నిత్య జీవితంలో యోగ ఉపయోగాలపై ఉపన్యాసం, వివిధ యోగాసనాల ప్రదర్శన




విశాఖపట్నంః నాల్గవ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఎం.వి.పి.కాలనీలోని ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) ప్రాంతీయ కేంద్రంలో గురువారం ఘనంగా జరిగాయి. ఇగ్నో ప్రాంతీయ కేంద్ర సంచాలకులు డా. ఎస్. రాజారావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటి యోగా శాఖలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న డా. ఆర్. తులసి రావు ముఖ్య అతిథిగా విచ్చేసి నిత్య జీవితంలో యోగా అనే అంశం పై ప్రసంగించారు.

అధ్యక్షత వహించిన ప్రాంతీయ కేంద్ర సంచాలకులు డా. రాజారావు సభను ప్రారంభిస్తూ అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రాముఖ్యత తోపాటు, ఉద్యోగ జీవితంలో యోగ వలన చేకూరే ఉపయోగాలు అందరికి వివరించారు. ముఖ్య అతిథి డా. ఆర్. తులసి రావు ప్రసంగిస్తూ మానవ శరీరంలో జనించే వివిధ అనారోగ్యాలకు కారణాలు, యోగ ద్వారా వాటిని దూరం చేసుకునే ఉపాయాలు వివరించారు.

కార్యక్రమంలో భాగంగా డయాబిటిస్, సయటికా వంటి అనారోగ్య సమస్యల నుండి ఉపశమనం కల్గించే వివిధ యోగాసనాలను ప్రదర్శించి, సభికులతో ఆయా ఆసనాలను వేయించారు. వీటిని ప్రతి రోజూ క్రమం తప్పకుండా వేసేవారికి అనారోగ్యం దూరమవుతుందని వివరించారు. ఇంతేకాకుండా యోగా ప్రాముఖ్యత, సంపూర్ణ ఆరోగ్య జీవితానికి యోగ ఏ విధంగా ఉపయోగపడుతుందనే విషయాల్ని ఒక పవర్ పాయింటు ప్రజెంటేషన్ ద్వారా సభికులకు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఇగ్నో ప్రాంతీయ కేంద్రం సహాయ ప్రాంతీయ సంచాలకులు డా. గోనిపాటి ధర్మారావు, సహాయకుల సచివులు ఏ.ఎల్.పి.రావు , ఇతర ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, ఇగ్నో విద్యార్థులు, ఇతరులు పాల్గొన్నారు.

## జూన్ 30 లోగా అపరాధరుసుం లేకుండా ఆస్తిపన్ను చెల్లించండి

**- కమిషనర్ హరినారాయణన్**

విశాఖపట్నం :- జివియంసికి చెందిన బకాయిదారులు ఆస్తిపన్ను నీటి ఛార్జీలను జూన్ 30వ తేదిలోగా ఎటువంటి అపరాధ రుసుం(వడ్డీ) లేకుండా చెల్లించాలని కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. జూన్ 24వ తేది ఆదివారం సెలవు దినమైనప్పటికి

జివియంసి ప్రధాన కార్యాలయం, అన్ని జోనల్ సౌకర్యం సెంటర్లలో చెల్లించవచ్చునని తెలిపారు. కావున సకాలంలో పన్నులు చెల్లించి జివియంసి అభివృద్ధికి దోహదపడాలని కోరారు.

## వితౌట్ టికెట్ అప్పన్న లాడు పులిహోర ఇచ్చట లభించును



సింహాచలం : సింహగిరిపై వేంచేసియున్న శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి (అప్పన్న)కు సొంతింటి మనుషులే ఖజానాకు భారీగా ఘండి కొడుతున్నారు సింహాచలం అప్పన్న ప్రసాదం దేశంలో ఎంతో ప్రత్యేకత ఉంది ముఖ్యంగా పులిహార లాడు అంతటి ప్రత్యేకత కల్గిన ప్రసాదాల ద్వారా స్వామి కి పెరిగిన రద్దీ రీత్యా భారీగా ఆదాయం సమకూరాల్సి ఉండగ ఇంటి దొంగల పనివల్ల స్వామి కి ప్రసాదాల ద్వారాలభించే ఆదాయంలో భారీగండి పడుతుంది ప్రసాదాల విక్రయాలద్వారా కాంట్రాక్టు కార్మికులు మరియు బ్యాంక్ ద్వారా కొందరు విదులు నిర్వహిస్తున్నారు వీరిపై సరైన నియంత్రణ కొరవవడం తో వారి ఇష్టారాజ్యంగా ప్రసాదాల విక్రయం కొందరకి సొంతవ్యాపారంలా తయారయ్యింది కొందరు సిబ్బంది టికెట్ లేకుండా ఎన్ని కావలిస్తే అన్ని లడ్డు పులిహార అమ్ముతున్నారు వీళ్ళను చూసి కొందరు దేవస్థానం సిబ్బంది ముక్కున వేలేసుకుంటున్నారు వొకానొక సమయంలో దేవస్థానం సిబ్బందికి కూడా వీరుభయపడట్లేదు కొందరు భక్తులతో దుర్భాషలాడుత్నారు అని భక్తులు అనేక సార్లు వాపోయారు వారి కి నచ్చిన వారికి కావాల్సినన్ని సప్లై చేస్తున్నారు అని కొందరి సిబ్బంది ద్వారా సమాచారం ఇందుకు నిదర్శనం ఈ ఓ రామచంద్రమోహన్ నియమించిన సూపెర్డెంట్ అన్నపూర్ణమ్మ కొద్దిరోజులుగా ఈ విషయమై రికార్డులు పరిశీలించగా 1700 లడ్డు మాయమైనట్టు తేలడం తో 17000 రూపాయలను దేవస్థానం అదికారులు వారి వద్దనుండి వసూలు చేసినట్టు సమచారం ఇకనైనా అదికారులు వీరి అవకతవకలపై లోతుగా విచారణచేసి ఇటువంటివి పునరావృతం కాకుండా గట్టి చర్యలు చేపట్టాలని భక్తులుకోరుకుంటున్నారు.

## యోగ సాధన భావి తరాలకు అందించవలసిన భాద్యత మనదే డిఆర్ఎం.మాథుర్

విశాఖపట్నం : యోగ సాధన ద్వారా మానసిక ప్రశాంతత తో పాటు ఆరోగ్యం కలుగుతుందని ఈ మహత్తర ప్రక్రియ ను భావి తరాలకు అందించవలసిన భాద్యత మనపై ఉందని, విశాఖపట్నం రైల్వే డివిజనల్ రైల్వే మేనేజర్ ముకుల్ శరన్ మాథుర్ పిలుపునిచ్చారు. గురువారం విశాఖపట్నం రైల్వే క్లబ్ లో జరిగిన నాల్గవ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా యోగాభ్యాసం చెయ్యాల్సిన అవసరం ఉందన్నారు. భారతీయ మహర్షులు అందించిన ఈ వేదవిద్య ను దేశ విదేశాల ప్రజలకు అందించడం భారతీయ సంస్కృతికి నిదర్శనం అన్నారు. గత నాలుగు సంవత్స రాలుగా కోట్లాది మంది ప్రజలు ఈ రోజు వివిధ ప్రాంతాల్లో యోగ ఆసనాలు ప్రదర్శించడం భారత జాతి ఖ్యాతి ని చాటి చెప్పడం అన్నారు. ఈ కార్యక్రమం లో విశాఖ జిల్లా యోగ సంఘం అధ్యక్షులు కె ఏ రాజు వివిధ సులభమైన ప్రాణాయామ ప్రక్రియను, ఆసనాలను అందరిచే చేయించారు. ఈ కార్యక్రమం లో అదనపు డి ఆర్ ఎం కె. ధనుంజయ్ రావు, సంజీలా మాథుర్,షకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.


**CORPORATION BANK**
**MVP Colony, Visakhapatnam-17**
**0891-2568755, 2798725**

**బంగారు నగల వేలం ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా యామిజాల రామ నరసింహం మండ, మా శాఖ నుండి బంగారు వస్తువుల హామీపై అప్పు తీసుకొని బ్యాంకు నిబంధనల ప్రకారము సదరు అప్పును నిర్ణీత కాలములో చెల్లించనందున అనేక పర్యాయములు నోటీసులు ఇచ్చినప్పటికి స్పందించనందునను దిగువ తెలిపిన బంగారు వస్తువులు తేదీ 30-06-2018 శనివారం మధ్యాహ్నం 4.00 గం.లకు మా శాఖలో వేలం వేయుట జరుగును. కావున ఆసక్తి ఉన్నవారు బహిరంగ వేలంలో పాల్గొని సదరు వస్తువులను కొనుగోలు చేసుకొనవలసిందిగా కోరుచున్నాము. సదరు వేలం వేయు తేదీని మార్చుటకు గానీ, రద్దు చేయుటకు గానీ బ్రాంచి మేనేజరుకి సర్వహక్కులు కల్గియున్నాయి.

| Sl.No | అప్పు నెం. | అప్పు తేదీ | సుమారు బరువు గ్రా.లలో |
|---|---|---|---|
| 1 | CADL 160006 | 08-08-2016 | 207.200 |

తేది.18-06-2018 సం/-
విశాఖపట్నం **Senior Manager**


## 25లోగా విత్తనాలు పంపిణీ

నాతవరం : ఖరీఫ్ రైతులకు ఈ నెల 25వతేదీ లోగా విత్తనాలు పంపిణీ చేస్తామని వ్యవసాయ విస్తరణాధికారి నారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గురు వారం స్థానిక విలేకరు లతో మాట్లాడుతూ నాలుగు రకాల విత్తనాలు 48 టన్నులు సిద్ధంగా ఉన్నాయన్నారు. మిగతా విత్తనాలు రెండు రోజుల్లో వచ్చిన వెంటనే పంపిణీ కార్యక్రమం చేపట్ట నున్నట్లు తెలిపారు.

# ముఖ్యమంత్రికి 'గీతం' శుభాకాంక్షలు



సాగర్‌నగర్ః ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెుదా తీసుకురావాడానికి పోరాట పథాన్ని ఎంచుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యం సఫలీకృతం కావాలని ఆకాంక్షిస్తూ గురువారం స్థానిక రుషికొండ వద్ద విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు. గీతం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు, వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు, ప్రొ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, తదితరులు విద్యార్థులతో కలిసి ముఖ్యమంత్రికి గీతం విశ్వవిద్యాలయం ప్రాంగణం ఎదుట పుష్పగుచ్ఛాలు అందజేశారు. గీతం ప్రధాన ద్వారం వద్ద ముఖ్యమంత్రిని చూడడానికి పెద్ద సంఖ్యలో వేచి ఉన్న విద్యార్థినీ విద్యార్థులను కాన్వాయ్ ఆపి దగ్గరుకు పిలిచిన చంద్రబాబు వారినుంచి శుభాకాంక్షలను స్వీకరిస్తూ అభివాదం చేయడంతో విద్యార్థులు అనందంతో కేరింతలు కొట్టారు.

# గీతంలో అంతర్జాతీయ విద్యార్థులకు ప్రవేశం



సాగర్‌నగర్ః గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ విద్యార్థులకు ఈ ఏడాది నుంచి వివిద కోర్సులో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు వైస్ ఛాన్సలర్ ఎమ్.ఎస్. ప్రసాద్‌రావు తెలిపారు. నేపాల్‌కు చెందిన పలువురు విద్యార్థులు గీతం ఇంజనీరింగ్ కోర్సులలో ప్రవేశం పొందిన సందర్భంగా గురువారంజరిగిన కార్యక్రమంలో విదేశీ విద్యార్థులు, తల్లిదండ్రులతో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ మానవ వనురుల మంత్రిత్వ శాఖ ఇటీవల ప్రారంభించిన స్టడీ ఇన్ ఇండియా ప్రాజెక్ట్‌లో దేశంలోని ఐఐటి, ఐఐఎమ్ వంటి ప్రముఖ విద్యా సంస్థలతో పాటు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంకు స్థానం కల్పించారని ఆయన తెలిపారు. దీనితో ప్రపంచంలోని వివిధ దేశాల విద్యార్థులకు గీతం చేరువ అవుతుందన్నారు. నేపాల్ సహ శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనాస్తాన్, తైవాన్, సింగపూర్ తదితర దేశాల విద్యార్థులనుంచి అనుహ్య స్పందన లభింస్తోందన్నారు. గీతం విశాఖ ప్రాంగణంతో పాటు హైదరాబాద్, బెంగళూర్ ప్రాంగణాలలో విదేశ విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తామన్నారు. అంతర్జాతీయ విద్యార్థుల ద్వారా ప్రపంచ ర్యాంకింగ్‌లో గీతంకు మెరుగైన స్థానం లభించగలదన్నారు. కార్యక్రమంలో అంతర్జాతీయ విద్యార్థి విభాగం డైరక్టర్ కె.పి.సి. కిషన్ గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# యోగా చేయడంతో దృఢ-చిత్తం, మానసిక శాంతి

- ఏపీ ప్రత్యేక రక్షణ దళం ఆధ్వర్యంలో సిబ్బంది యోగాసనాలు
- ముఖ్య అతిథిగా పాల్గొన్న పి.కె. పాత్రో
- విశాఖ సీఎంఆర్ వారి విద్యార్థులకు వితరణ




విశాఖ సిటీః ప్రతీ నిత్యం యోగాసనాలు వేయడం ద్వారా విద్యార్థులలో దృఢచిత్తం ఏర్పడి, శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతత లభ్యమవుతా యని నాల్కో బ్రాంచి మేనేజర్, విశాఖపట్నం పి.కె. పాత్రో పేర్కొ న్నారు. గురువారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షణ దళం సిబ్బంది వుడా బీచ్ రోడ్డులో వున్న లాసన్స్ బే కాలనీనందు డిప్యూటీ జనరల్, ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షణ దళం ప్రతినిధి మాదిరెడ్డి ప్రతాప్ పిలుపు మేరకు ఈ యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌ఏ బాషా, యేసురత్నం, డికెఎస్ రాజు, సూచనలిస్తూ శ్రీధర్, రమేష్, ఇతర సిబ్బంది మరియు లయన్స్ ఎడ్యుకేషన్ సొసైటీ డఫ్ అండ్ డమ్ స్కూలు విద్యార్థులు యోగా మాస్టర్ సంతోష్ కుమార్, యోగా సిటీ నుండి లావణ్య హాజరై ఓం శాంతి ఎలిమెంటరీ స్కూల్ మరియు ఇతర స్కూళ్ల నుండి విద్యార్థులు మొత్తం 260 మంది విద్యార్థులచే యోగాసనాలు వేయించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథితోపాటు నెల్కో ఏజీఎం బి.,ఎస్. సింగ్, బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ జి. ఉమామహేశ్వరరావు, కెనరా బ్యాంక్ మేనేజర్ కె.వి.వి.ఎస్. మూర్తి. బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ ఎ. మోహనరావు తదితరులు పాల్గొన్నారు. విశాఖ సీఎంఆర్ వారు టెన్త్ విద్యార్థులకు బ్యాగులను, స్టడీ మెటీరియల్ పంపిణీ చేసి యోగాపట్ల ఆశక్తి కలిగించారు.




# ఎస్‌డీఐలో యోగా యువ సమ్మేళనం

విశాఖపట్నం : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర యువజన కార్యకలాపాలు మరియు క్రీడలు మంత్రిత్వ శాఖ వారి ఆధ్వర్యంలో ఆరిలోవలో వున్న స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ లో గురువారం నాడు యువ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంచాలకులు వైద్యనాధ రావు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 15 నుండి 29 మధ్య వయస్కులైన యువతలో అపారమైన శక్తి సామర్థ్యాలు వుంటాయని, వాటిని సరైన సమయంలో సరైన మార్గంలో నడిపించ గలిగితే బంగారు భవిష్యత్తు స్వంతమవుతుందని అన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ ఎన్నెస్సెస్ అధిపతి ప్రొఫెసర్ సంపత్ కుమార్, జిల్లా యువ సమన్వయకర్త చందన, మేనేజరు శ్రీనివాసరావు యువత కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న పలు కార్యకలాపాలను వివరిం చారు.

శరీరాన్నీ, మనసుని అనుసంధానించు కునేందుకు యోగా ఉప యుక్తమని, ఎన్నో రుగ్మతలకు ఖర్చు లేని సహజ చికిత్సయని యోగా నిపుణుడు బి.ఎస్.ఎన్. మూర్తి తెలిపి, విద్యర్థులచే యోగాసనాలు వేయించారు. 300 మంది విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## చంద్రన్న పెళ్ళికానుక అందజేత

భీమునిపట్నం : స్థానిక 23 వవార్డు కృష్ణాకాలని చర్చిలో చంద్రన్న పెళ్ళికానుక బాండ్ పెళ్లి కూతురు గుమ్మడి నీరజ, పెళ్లి కొడుకు జోగా పాల్ డానియేల్ లకు భీమిలి డివిజన్ టీడీపీ అధ్య క్షులు గంటానూకరాజు అందజేశారు. భీమిలి యూసీడి సమన్వ యాధికారి బి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళ్యాణ మిత్ర చింతపల్లి ఎల్మాజి,టీడీపీ నాయకులు కనకల అప్పల నాయుడు, మారోజు సంజీవ్ కుమార్, డెక్కన్ శ్రీను, అప్పికొండ నూకరాజు, ఊళ్ళ దుర్గారావు, కామేష్, కృష్ణారావు మాష్టంపాల్గొన్నారు.

## ఎంకాంలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

నర్సీపట్నం : ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎంకాంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నా మని కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్రావు తెలిపారు. 2018-2019 విద్యా సంవత్సరానికి సంబంధించి అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు పిజి కోర్సు సమన్వయకర్త జి.శ్రీనివాస రావును 9290812640 నంబరులో సంప్రదించాలని కోరారు.

### విశాఖ రైల్వేస్టేషన్‌లో

# రైల్వే సివిల్ డిఫెన్సై టీమ్ మాక్ రెస్క్యూ సాధన



విశాఖపట్నం ప్రమాదం జరిగిన సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టవలసిన చర్యలను మాక్ రెస్క్యూ సాధన ద్వారా చేసి చూపించారు ఈస్ట్ కోస్ట్ రైల్వే సివిల్ డిఫెన్సె సిబ్బంది. గురువారం సాయంత్రం విశాఖపట్నం రైల్వే స్టేషన్ లో జరిగిన ఈ ప్రదర్శన ద్వారా రైల్వే ప్రయాణీకుల్లో అవగాహనా, రైల్వే సిబ్బంది లో అప్రమత్తత కొరకు సివిల్ డిఫెన్సె సిబ్బంది తో కలిసి ఈస్ట్ కోస్ట్ రైల్వే రక్షణ సిబ్బంది నిర్వహించినట్టు తెలిపారు. రైల్వే స్టేషన్ ప్రధాన టికెట్లు విక్రయ కేంద్రం వద్ద జరిగిన మాక్ ప్రదర్శనలో ఎప్పుడైనా అగ్ని ప్రమాదం జరిగినట్లయితే ఏ విధంగా ప్రయాణీకులను రక్షించాలి అనే అంశాన్ని ప్రత్యక్షంగా నిర్వహించి చూపించారు.

నిచ్చెన ల ద్వారా అగ్ని ప్రమాదం లో రైలు లో ఉన్న వారిని ఏ విధంగా సురక్షితంగా రక్షించాలి అనే అంశం చేసి చూపించారు. అనంతరం ప్రయాణీకులకు సురక్షిత ఏర్పాట్లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖపట్నం డివిజినల్ రైల్వే మేనేజర్ ముకుల్ శరన్ మాథుర్, అదనపు డివిజినల్ రైల్వే మేనేజర్ కె. ధనుంజయ్ రావు ఈ కార్యాచరణను పర్యవేక్షించినట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ మాక్ ప్రదర్శన లో ఈస్ట్ కోస్ట్ రైల్వే రక్షణ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టాలు పంపిణీకి లబ్ధిదారులు




భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గ ఇన్చార్జి విజయ్ బాబు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా పట్టాలు పంపిణీ కార్యక్రమానికి లబ్ధిదారుల బస్సులను జెండా ఊపి ప్రారంభించారు.

ఈ కార్య క్రమంలో భీమిలి జోనల కమిషనర్ బి.సన్యాసి నాయుడు, ఏఎంసీ ఛైర్మన్ కోరాడ నాగభూషణరావు, గిడ్డంగుల డైరెక్టర్ మణి శంకర నాయుడు, భీమిలి డివిజన్ ప్రెసిడెంట్ గంటా నూకరాజు, 4వ వార్డు ప్రెసి డెంట్ మన్యాల సోం బాబు, కాసరపు నాగ రాజు, పి.యోగి ఎం.సంజీవ్ కుమార్, జి.పోలిరాజు, కామేష్ తదితరులు పాల్గొన్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**
**ఇంజనీరింగ్ పనులు**

1. ప్రకటన నెం. eT-Central-WAT-09-2018, తేదీ. 08.06.2018

**పని పేరు:** వాల్తేరు డివిజన్ K.K మార్గంలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/కోరాపుట్ వారి పరిధిలోని జరాటి-మల్లిగురా స్టేషన్స్ మధ్యన కి.మీ. 216.030 వద్ద వంతెన నెం. 669 పైన 332 నెంబర్లు అదయిన స్టీల్ చానల్ స్లీపర్లను కొత్త గాల్వనైజ్డ్ స్టీల్ చానల్ స్లీపర్లతో క్యాజువల్ రిన్యువల్ చేయుట.

**పని విలువ సుమారు:** ₹1,07,72,790.34, బయానా: ₹ 2,03,870/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 5,900/-, పని పూర్తి చేయు కాలం: 06 (ఆరు) నెలలు.

2. ప్రకటన నెం. eT-Central-WAT-10-2018, తేదీ. 08.06.2018

**పని పేరు:** వాల్తేరు డివిజన్ కొత్తవలస-కిరండూల్ మార్గంలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/ కోరాపుట్ వారి పరిధిలోని జరాటి-మల్లిగురా స్టేషన్స్ మధ్యన కి.మీ. 209/28-29 వద్ద వంతెన నెం. 638 దగ్గర, కి.మీ. 211/5-6 వద్ద వంతెన నెం. 638 దగ్గర & కి.మీ. 211/ 22-23 వద్ద వంతెన నెం. 640 దగ్గర బాక్స్ పుషింగ్ విధానం ద్వారా R.C.C బాక్స్ కల్వర్టులు సైజు 3.75x3.2M నిర్మించుట.

**పని విలువ సుమారు:** ₹6,27,91,963.07, బయానా: ₹ 4,63,960/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 11,800/-, పని పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు) నెలలు.

**టెండరు ముగింపు తేదీ & సమయం:** (అన్ని టెండర్లకు) 24.07.2018న 1330 గంటలు

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికీ అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైనా మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

డివిజనల్ రైల్వే మేనేజరు (ఇంజనీరింగ్), వాల్తేరు
PR-169/J/18-19

# ఘనంగా ప్రపంచ యోగా దినోత్సవం



యానాం : యోగాసనాలద్వారా సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఋషులు చెప్పిన పలు ఆసనాలపై ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన యోగా దినోత్సవాన్ని యానాంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ధ్యాన మందిరం కమిటీ సభ్యులు కాపుగంటి సూర్యనారాయణమూర్తి. చీకట్ల సత్యనారాయణమూర్తి, టేకుమూడి వెంకటరావు, సాయి ఇన్‌ఛార్జి రాయుడు పర్యవేక్షణలో స్థానిక జిఎంసి బాలయోగి క్రీడామైదానంలో ధ్యాన మందిరంలో నిర్వహించి న ప్రపంచ యోగా దినోత్సవానికి పరిపాలనాధి కారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు, మున్సిపల్ కమీషనర్ జి. గౌరీసరోజా, ఎస్పీ నీతిన్ గోహల్, ముఖ్యఅతిధిలుగా హాజరై యోగా దినోత్సవాన్ని పాల్గొని పలు ఆసనాలను వేశారు. ఉదయం స్థానిక క్రీడా మైదానం నుండి వేలాది మంది ప్రజలు యానాం పురవీధులలో యోగా యొక్కా లక్ష్యాలను ప్రజలకు అవగాహన కల్పించేందుకు భారీ ఊరేగింపు నిర్వహించారు. పలు బ్యానర్లు, కరపత్రాలు, భారీ ఎత్తున నినాదాలుచేస్తు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం వరకు యోగా దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్. సుబ్బన్న, వివిధ పాఠశాలలకు చెందిన కోచ్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ యోగ దినోత్సవం

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా అన్నవరం గ్రామ పంచా యతీ ఆవరణలో యోగా శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి రాజాల.గంగాభవాణి, శంఖవరం ఎమ్పీ డివో శ్రీను మరియు ఎమ్మార్వో, పంచాయతీ సెక్రటరీ రామ్ శ్రీనివాస్, ఎస్పీఎఫ్ కానిస్టేబుల్స్, కె.వి.మాష్టారు, విద్యార్థులు, అన్నవరం టిడిపి టౌన్ ప్రెసిడెంట్ వీర్ల.సూరిబాబు, న్యాయవాది రాజాల.చిట్టిబాబు, మండల వైస్ ప్రెసిడెంట్ బొమ్మిడి.సత్తిబాబు, మడ్డు.వీరబాబు, బలువు. రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచి రాజాల.గంగాభవాణి, టౌన్ టిడిపి అధ్యక్షుడు వీర్ల.సూరిబాబు మాట్లాడుతూ నేను నుంచి మనం దిశగా చేసే ప్రయాణమే యోగా అని, అది సమతౌల్యాన్ని, ప్రశాంతతను ఇస్తుంది అని, ఏకాగ్రతను పెంచడంలో తోడ్పడుతుందని, అమితమైన బలాన్నిస్తుందని కాబట్టి యోగాను తమ జీవితంలో ప్రతీ ఒక్కరు భాగం చేసుకోవాలని అన్నారు.

# కాకినాడలో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం



కాకినాడ: మన దేశ సంస్కృతిలో భాగంగా ఆవిర్భవించి అంతర్జాతీయ ఖ్యాతి పొందిన యోగాను అందరూ అనుసరించాలని కాకినాడ నగర మేయర్ సుంకర పావని పిలుపునిచ్చారు కాకినాడ జిల్లా క్రీడా ప్రాంగణంలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవం లో ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం యోగా అంతర్జాతీయ గుర్తింపు పొంది అనేక దేశాల ప్రజలు అనుసరిస్తున్నారు ప్రతి మనిషి జీవితంలో దైనందిన కార్యక్రమంగా ఉండాలన్నారు

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు మాట్లాడుతూ యోగ ద్వారా మనుషులకు నియమ నిబంధనలు అలవడ తాయని అన్ని వర్గాల ప్రజలు యోగ అను సరించడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందన్నారు.

జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి గుర్తింపు పొంది ప్రతీ సంవత్సరం జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రపంచ దేశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే అది ఒక యోగా తోనే సాధ్యమని ప్రతిరోజు ఆసనాలు ఆచరించాలని ఆయన తెలిపారు ఈ సందర్భంగా వివిధ యోగ ప్రక్రియలను యోగా గురువులు ఎం వి.రాఘవ్ ఆనంధ్ బివిసి నాగేంద్ర, రాజు, అశోక్ ,రాణి నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎన్ సిసి లెఫ్టినెంట్ కల్నల్ నాయుడు డిఆర్ఓ ఎస్ వి ఎస్ సుబ్బలక్ష్మి కార్పొరేటర్లు 47 వ డివిజన్ వెంకటలక్ష్మి, 5వ డివిజన్ సుజాత డిఆర్డిఎ పిడి ఎస్ మల్లిబాబు, డ్వామా పిడి, జి .రాజకుమారి , డిఇవో అబ్రహం , సర్వ శిక్ష అభియాన్ పీవో ఎమ్, శేషగిరి రావు ఆర్డీవో ఎల్, రఘుబాబు బాబు తదితరులు పాల్గొన్నారు

## భూసమస్యల పరిష్కారమే లక్ష్యం

తాళ్లరేవు: భూసమస్యలు పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న గ్రామసభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కాకినాడ ఆర్డీవో లంకె రఘుబాబు తెలిపారు. మండలంలోని పి మల్లవరం, జి హేమవరం పంచాయతీల వద్ద రెవెన్యూ గ్రామసబలు జరిగాయి వీటికి తాహశీల్దార్ లోదాజోసప్, డిప్యూటీ తహశీల్దార్ క్రిష్ణకుమారి లు అధ్యక్షత వహించారు. పి. మల్లవరంలో జరిగిన గ్రామసభకు ఆర్డీవో రఘుబాబు రైతులనుద్దేశించి ప్రసంగించారు. గ్రామస్థాయి లో భూసమస్యలను పరిష్కరించేందుకు ఈ వేదిక ఎంతో ఉపయోగపడతాదన్నారు. సెక్షన్ 22(ఎ) ప్రకారం నిషేధిత భూములను గుర్తిస్తామన్నారు.అనంతరం పలు అంశాలపై అధి కారులు సమీక్షించారు. పి. మల్లవరంలో 28 సమస్యలపై దరఖాస్తులు వచ్చినట్లు తహశీల్దారు తెలిపారు. ఈ సభలో జిల్లా సహకార శాఖ ఉపాధ్యక్షుడు దున్నా జనార్ధనరావు, జడ్‌పిటిసి పి. రామలక్ష్మీ, పలువురునాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు స్వల్పగాయాలు

యానాం : ముమ్మిడివరం శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాలకు ఆటోపై వెళ్తున్న విద్యార్థినిలకు ఆటో తిరగబడటంతో స్వల్ప గాయాలు అయ్యాయి. గురువారం ఉదయం ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన బస్సు రాకపోవడంతో పదిమంది విద్యార్థులు అటోపై వెళ్తుండగా స్థానిక కామరాజు చిల్డ్రన్ పార్కువద్ద ప్రధాన రోడ్డుమార్గం మలుపువద్ద తిరగబడింది. ఈ ఘటనలో పది విద్యార్థులకు గాను ఐదుగురు విద్యార్థులకు గాయాలుపాలవ్వగా వీరిని హుటాహుటిన యానాం ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్సనిమిత్తం తరలించారు. జరిగిన ఘటనపై పోలీసులు ఆరాతీసి కేసు నమోదుచేశారు. వైద్యులు పరీక్షఅనంతరం స్వల్పగాయాలు అయ్యాయని తెలిపారు.

## నేడు మోషన్ అకాడమీ ప్రారంభం

అనకాపల్లి: మోషన్ నేచరింగ్ పొటెన్షియల్ ట్రూత్ ఎడ్యుకేషనల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 9.30 గంటలకు ఐఐటీ - జేఈఈ బిట్ సాట్ ఎంసెట్ కళాశాలను ప్రారంభించబడునని డైరెక్టర్ కాండ్రేగుల ప్రవీణ్ అన్నారు. గురువారం ఉదయం ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డులో గల గణేష్ స్కాన్ ఎదురుగా గల కళాశాల ఆవరణలో ఆయన మాట్లాడుతూ రాజస్తాన్ కోటా నుంచి వైజాగ్ జోన్‌కు నాలుగు ఐఐటీ - జెఈఈ, మెడికల్, ఎంపెట్ అకాడమీలు మంజూరుయ్యాయన్నారు. ఆశీలుమెట్ట ఒకటి, మధురవాడలో రెండు, అనకాపల్లిలో ఒకటి మొత్తం నాలుగు బ్రాంచీలను ప్రారంభిస్తున్నామని ప్రవీణ్ అన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆడారి కిశోర్‌కుమార్ మాట్లాడుతూ నీట్, ఎంసెట్‌ల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకే ఎక్కువ ర్యాంకులు వస్తున్నాయన్నారు. డిజిటల్ ఎడ్యుకేషన్‌ను మొదటసారిగా ప్రారంభిస్తున్నది మోషన్ అకాడమేనని అయన అన్నారు. ఈ అవకాశాన్ని అనకాపల్లితో పాటు రూరల్ జిల్లా ప్రాంతాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని కిశోర్‌కుమార్ కోరారు. మోషన్ అకాడమీ ప్రారంభ కార్యక్రమానికి ఆంధ్రా యూనివర్శిటీ రిజిస్ట్రార్ ఉమామహేశ్వరరావు, డీఆర్‌డిఎ పిడీ సత్యసాయి శ్రీనివాస్, డీఎస్పీ కె.వి. రమణ, విద్యార్థి సంఘ నాయకులు ఆడారి కిశోర్‌కుమార్ హాజరవుతారని ప్రవీణ్ తెలిపారు.

## రైతు సమస్యలు పరిష్కారానికే రెవిన్యూ సదస్సులు

ఆలమూరు : రైతు సమస్యలు పరిష్కారానికే రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ కె.పద్మావతి అన్నారు. గురువారం మండల పరిధి మోదుకూరు, చింతలూరు గ్రామాలలో రెవిన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడు తూ నిషేధిత భూములు, రైతు భూసమస్యలు పరిష్కరించేందుకు ఈ సభలు నిర్వహించబడుతున్నాయని ఆమె అన్నారు. పలు భూసమస్యలపై వచ్చిన దరఖాస్తులను ఆమె స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ పి.వి.ఎస్.ఆర్. కృష్ణమూర్తి, ఆర్.ఐ. ఎమ్.జానకిరాఘవ, సర్వేయర్ కె.అప్పారావు, విఆర్వోలు అరుణకుమారి, వెంకటేశ్వరరావు, విఆర్‌ఏలు, రైతులు పాల్గొన్నారు.

### ప్రధానోపాధ్యాయుల డిడిఒ అధికారాలను కొనసాగించాలి

కాకినాడ :ఉపాధ్యాయ సంఘాలు అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను ప్రభుత్వం కాలరాయడానికి చూస్తుం దని దీనిపై ఎటువంటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని ఎస్‌టియు జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వెంకటరావు, పి.దొరబాబు తెలిపారు. గురువారం రాష్ట్ర సంఘ పిలుపుమేరకు కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన దీక్ష చేపట్టారు.ఎస్‌టియు రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి సుబ్బరాజు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులకు డిడిఒ అధికారాలను పునరుద్ధరించేవరకు వివిధ దశలలో పోరా టం చేస్తామన్నారు. రు.398 కనీస వేతనంపై నియమింపబడిన స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు సమస్య గత మూడు దశాబ్దాలపైగా పెండింగ్ ఉందని 2008 డిఎస్‌సి ఉపాధ్యాయులకు వేతన సవ రణలో జరిగిన అన్యాయాన్ని వెంటనే సవరించాలని కోరా రు. ఈ దీక్షలో జిల్లా కార్యదర్శి రామరాఘవ,రాష్ట్ర నాయకులు తదితర నాయకులు, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

# సమ్మెతో స్థంభించిన కార్యకలాపాలు



యానాం : రైస్ మిల్లులో పనిచేస్తున్న కార్మికులకు నూతన వేతన ఒప్పందం అమలు చేయాలని కోరుతూ చేపట్టిన సమ్మెకారణంగా వివిధ రైసం మిల్లుల్లో కార్యకలాపాలు స్థంభిం చాయి. గురువారం ఉదయం అడవిపురంలోని గాయంత్రి మోడ్రన్ రైస్ మిల్లు, పిల్లారాయి వీధిలోని ఉన్న సుముఖ వీరశ్వర రైస్ మిల్లులో పనిచేస్తున్న వందలాదిమంది కార్మికులు విధులకు స్వస్తి పలికి రైస్ మిల్లుల వద్ద బైఠాయించారు. యానాం రైస్ మిల్లు వర్కర్స్ యూనియన్ ఇచ్చిన పిలుపుమేరకు కార్మికులు చేస్తున్న న్యాయమైన డిమాండ్లను అమలు జరిగేవరకు ఆందోళన కొనసాగుతుందని యూని యన్ నాయకులు తెలిపారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యానాం పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేశారు. యాజమాన్యానికి, కార్మికుల మధ్య నెలకొన్న సమస్యను అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో పరిష్కారం అయ్యేవరకు ఇతర ప్రాంతాలనుండి ఎవ్వరూ ఈ మిల్లులో పనిచేయకుండా కార్మికులకు అంద రూ సహకరించాలని యూనియన్ నాయకులు కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రెండు సంవత్సరాలకు ఒకసారి జరుగుతున్న నూతనవేతన ఒప్పందం అమలు జరగకుండా యాజమాన్య అడ్డుకోవడానికి ప్రయత్నంచేస్తుం దని కార్మికులు ఆరోపించరు. ఇప్పటికీ 5 దఫాలుగా చర్చలు జరిగినప్పటికీ న్యాయమైన డిమాండ్లు అమలకు ఒప్పుకోకపోవడంతో గత్యం తరం లేని పరిస్థితులలో సమ్మెకు దిగవలసి వచ్చిందన్నారు. ఈ సమస్యను సత్వరం పరిష్క రిస్తే సమ్మె ఎత్తివేస్తామని యూనియన్ నాయకులు తిరుకోటి శ్రీనివాసు, దాసరి రాజు, కె. నాగేశ్వరరావు, వి. సుబ్బారావు, ఎ. సత్తిబాబు, ఎం. శ్రీను, వందలాదిమంది కార్మికులు, తదితరుల పాల్గొన్నారు.

# రెవిన్యూ గ్రామసభలు సద్వినియోగ పరుచుకోవాలి

### ఆర్.డి.వో రఘుబాబు

కాకినాడ:రెవిన్యూ గ్రామ సభలలో భాగముగా కాకినాడ పట్టణము నందు ఈ రోజు ఉదయము స్థానిక వార్ఫురోడ్డు నందు గల పిండాల సత్రము వద్ద గల ప్రగోడ స్కూల్ నందు గ్రామ రెవిన్యూ సభ ఏర్పాటు చేయడమైనది. సదరు సభకు ముఖ్య అతిధిగా కాకినాడ ఆర్.డి.వో ఎల్.రఘు బాబు హాజరైన్నారు. సభకు హాజరైన మేడలైన్ రైతులను ఉద్దేశించి ఆర్.డి.వో మాట్లాడుచూ ఈ యొక్క రెవిన్యూ గ్రామ సభలు ఈ నెల 20.06.2018 నుండి వచ్చే నెల జూలై 5 వ తేదీ వరకు జరుగునని ప్రత్యేక రెవిన్యూ గ్రామ సభలు ద్వారా రెవిన్యూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకొనబడునని సదరు సభలో ఆర్.డి.వో ఎల్.రఘుబాబు మాట్లాడుతూ ముఖ్యముగా రెవిన్యూ అంశములు అయిన సెక్షన్ 22ఎ రిజిష్టరు (నిషేదిత ఆస్తులు జాబితా) పై వచ్చు దరఖాస్తులు, భూమి క్రయ విక్రయములకు సమబంధించిన దరఖాస్తులు, చుక్కల భూమిలపై వచ్చు దరఖాస్తులు, అటవీ భూములు, పట్టణ భూ క్రమబద్దీకరణ మరియు ఇండ్ల స్థలములు అదేవిధముగా కౌలు రైతు యొక్క సంయుక్త బృందాల ఏర్పాటుకు సంబంధించి ఈ యొక్క గ్రామ సభలు నిర్వహించబడుచున్నవని ఈ యొక్క గ్రామ సభల ద్వారా సంబంధిత సమస్యల పరిష్కా రానికి సదరు రెవిన్యూ గ్రామ సభలు సద్విని యోగము చేసుకోవాలని తెలిపియున్నారు. సదరు గ్రామ సభలో పట్టాదారు పాసుపుస్తక ములు దరఖాస్తు చేసుకొన్న రైతులకు ఆర్.డి.వో చేతుల మీదగా ఈ పాసుపుస్తకములు అందజే యడమైనది. ఈ గ్రామ సభలో ఆర్.డి.వో తోపాటు దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ రమేష్ బాబు, కాకినాడ అర్బన్ తహశీల్దార్ జి.వరహలయ్య, డిప్యూటి తహశీల్దార్ పొన్నమండ శ్రీనివాస రావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రవితేజ, గ్రామ రెవిన్యూ అధికార్లు కాయల సత్యనారాయణ, కొవ్వూరి శ్రీను, పుల్లా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 33 జివోను తక్షణమే రద్దుచేయాలి: సిపిఎం

విశాఖపట్నం : పేద, సామాన్య మద్యతరగతి ప్రజలకు వైద్యం అందుబాటులోకి తెచ్చేందుకు 2006లో అప్పటి ప్రభుత్వం విమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ నిర్మాణం చేపట్టింది. 2016 నుండి విమ్స్‌లో వైద్య సేవలు ప్రారంభమ య్యాయి. ఉత్తరాంధ్రాకే తలమానికంగా ఉన్న విమ్స్‌ను పూర్తిస్థాయిలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా ప్రభుత్వం అభివృద్ధి చేయకుండా పిపిపి పేర ప్రైవేటీకరణ చర్యలు ప్రారంభిం చడం చాలా ఆందోళన కలిగిస్తున్నది. అందులో భాగంగానే 33 జివోను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఈ జివోను రద్దుచేయాలని సిపిఎం పార్టీ విజ్ఞప్తి చేస్తున్నది.

ఇప్పటికే విమ్స్ హాస్పటల్ నందు ఎక్సరే, స్కేనింగ్ ఇతర వైద్యపరిక్షలన్నింటికి అత్యధిక మొత్తంలో డబ్బులు వసుళ్ళు చేస్తున్నారు. ఈ సేవలన్ని ఉచితంగా అందించాలి. విమ్స్ హాస్పటల్ ప్రభుత్వమే నడపాలని, దీనికి పర్మినెంట్ డాక్టర్లును, నర్సులను, ఇతర సిబ్బందిని నియమించి పేద, మద్యతరగతి ప్రజలకు ఉచితంగా వైద్యం అందించాలి. ఇప్పటికే కార్పొరేట్ వైద్యం పెరగడంతో ఉత్తరాంధ్ర ప్రజలు వైద్యానికి దూరమయ్యారు. విమ్స్ ప్రారంభం అయిన తరువాత ఉత్తరాంధ్ర ప్రజలకు వైద్యం అందుబాటులోకి రావడం చాలా ఆనందాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు 33జివోను తీసుకువచ్చి 10 విభాగాలను పిపిపి పద్దతిలో ప్రైవేట్‌వారికి కట్టబెట్టాలనే నిర్ణయం వలన పేదలు వైద్యానికి దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. కావున తక్షణమే ప్రైవేట్‌పరం చేసే 33జివోను రద్దు చేయాలి. ప్రభుత్వం బడ్జెట్టులో సం॥100 కోట్లు నిధులు కేటాయించి మరింత అభివృద్ధిచేయాలని, ప్రైవేటీకరణచర్యలు ఉపసంహరిం చుకోవాలని, శాశ్వత ప్రాతిపదికన డాక్టర్లను, నర్సులను నియమించాలని సిపిఎం పార్టీ కోరుతుంది.

### పాఠశాలలకు మరో రెండు రోజులు సెలవు

అనకాపల్లి: రాష్ట్రంలో ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మరో రెండు రోజులు పాఠశాలలకు సెలవలు పొడిగించింది. ఇప్పటికే మంగళ, బుధ లక్ష్మివారాలలో పాఠశాలలకు సెలవులు ప్రకటించిన సంగతి విధితమే. అయితే ఎండల తీవ్రత దృష్ట్యా విద్యార్దిని, విద్యార్దులను దృష్టిలో పెట్టుకుని, శుక్ర, శనివారాలు కూడా పాఠశాలలకు సెలవులు ప్రకటించాలని ఆదేశించింది. తిరిగి యదావిధిగా సోమవారం నుండి పాఠశాలలు పనిచేస్తాయని నిబందనలకు విరుద్దంగా ఎవరైనా పాఠశాలలు తెరిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# సిఆర్‌సిలో ఘనంగా "యోగా దినోత్సవ వేడుకలు"

### మానసికోల్లాసానికి యోగా తప్పనిసరి - యోగాచార్య సత్తిరెడ్డి



రావులపాలెం : ప్రతి మానవుడు ప్రశాంతత కలిగి, పూర్తి ఆరోగ్యంగా ఉండాలంటే యోగా తప్పనిసరిగా చేయాలని యోగాచార్య కర్రి సత్తిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రావులపాలెం సిఆర్‌సిలో యోగా దినోత్సవ వేడుకలను యోగా మిత్రమండలి కన్వీనర్ యోగాచార్య కర్రి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మనసు, వాక్కు, కర్మలను నియంత్రణలోకి తీసుకువచ్చే మహత్తర సాధనమే యోగా అని, ఆత్మనూ శరీరాన్ని లయబద్ధం చేసే అద్భుత సాధన క్రియ యోగా అని, ప్రస్తుత కాలంలో ఆరోగ్యకరమైన, సంతోషకరమైన జీవనం నిమిత్తం ప్రతి ఒక్కరూ యోగాను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. యోగా అలవర్చుకోవడం వల్ల మానసికోల్లాసంతోపాటు శారీర సమస్యలును దూరం చేసుకోవచ్చని అన్నారు. ప్రస్తుత స్పీడు కాలంలో మానవుడు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టకపోవడంతో అనేక సమస్యలతో బాధపడుచున్నారని అటువంటి వార్కి యోగాకు మించిన మరోమార్గంలేదని అన్నారు. యోగాచార్య సత్తిరెడ్డి ఆధ్వర్యంలో పలు యోగాసనాలు ప్రదర్శించి యోగాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భగా ఏర్పాటుచేసిన యోగాకు సంబంధించి పలు నృత్యకార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం యోగాచార్య సత్తిరెడ్డిని ఘనంగా యోగా మిత్ర మండలి సభ్యులు, సిఆర్‌సి సభ్యులు తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి మల్లిడి కనికిరెడ్డి, డి. వెంకటరెడ్డి, నందం వీర వెంకట సత్యనారాయణ, చిర్ల కనికిరెడ్డి, మోటూరి సూర్యప్రకాశరావు, గుర్రాల వెంకటేశ్వరరావు, డా॥ రామారావు, కనకారావు, పిట్టా నాగేశ్వరరావు, సాహేబ్ రెడ్డి, యోగా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ శ్రేయస్సుకు, ఆరోగ్యానికి యోగా దివ్యౌషధం



ఆలమూరు : యోగా శారీరక ఆరోగ్యానికి, మానవ శ్రేయస్సుకు దివ్యౌషధం అని ఎంపిడిఓ ఎమ్.వి.రమణారావు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణములో ఎంపిడిఓ ఎమ్.వి.రమణారావు ఆధ్వర్యంలో యోగాసనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రమణారావు మాట్లాడుతూ ప్రస్తుత వైజ్ఞానిక యుగంలో కూడా మానవజీవితంలో సంపూర్ణ ఆరోగ్యం, ఆనందం అనేవి కనుమరుగయ్యి అంతులేని రోగాలు, భయం, మానసిక ఆందోళన కుటుంబ సామాజిక, వ్యక్తిగత సమస్యలతో సతమతమవుతూ జీవితాన్ని సాగిస్తున్నారని అన్నారు.

మనలో అంతరచైతన్యాన్ని మేల్కొలపటం ద్వారా ఆరోగ్య, ఆనందమయ జీవితం వైపు నడిపించే మహోన్నత మార్గము ధ్యానం అని ఆయన అన్నారు. తాను 18సం॥లు యోగా చేస్తున్నానని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్తపల్లి ధనలక్ష్మి, తహశీల్దార్ కె.పద్మావతి, ఎంఈఓ ఎన్.రామచంద్రరావు, మండల పరిషత్ సూపరింటెండెంట్ టి.వి. సురేంద్రరెడ్డి, ఏపిఓ ఎ.వి.రామారావు, ఏపిఎమ్. సాంబశివరావు, ఆర్.ఐ. ఎమ్.జానకిరాఘవ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

### పెదపల్లిలో మూతపడిన

# మినరల్ ప్లాంట్

యలమంచిలి రూరల్ : మున్సిపాలిటీ పరిధి పెద్దపల్లి వార్డులో మినరల్ వాటర్ ప్లాంట్ మూతపడటంతో సురక్షిత నీరుదొరకడం లేదు. దీంతో వార్డు ప్రజలు యలమంచిలి పట్టణంలోని పలు ప్రాంతాలకు వెళ్లి నీరు కొనుగోలు చేసి తీసుకువస్తున్నారు. సుమారు నాలుగు రోజులుగా ఇక్కడ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ వార్డులో నీరు సరక్షితం కాకపోవడంతో ప్రజలకు సురక్షిత నీరు అందంచేందుకు వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. నీరు తాగిన నాటి నుంచి ఎలాంటి వ్యాధులు ప్రబలడం లేదని స్థానికులు తెలిపారు. ఈ వాటర్ ప్లాంట్ నిర్వహణ ఒక ప్రైవేటు భవనంలో నిర్వహించేవారు. అయితే ఆ భవన యాజమాన తనకు అవసరం కావడంతో ఖాళీ చేయించారు. దీంతో ఈ వాటర్ ప్లాంట్ మూతపడింది. దీంతో మినరల్ వాటర్ కోసం సుమారు మూడు కిలో మీటర్ల దూరంలో ఉన్న యలమంచిలి పట్టణానికి వెళ్లి కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి వాటర్ ప్లాంట్ కొనసాగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## స్కూల్ బస్సు పునరుద్ధరించాలని వినతి

రావికమతం : అనకాపల్లి నుంచి మరుపాక మోడల్ స్కూల్‌కు తిరిగే బస్సును పునరుద్దరించాలని ఆ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు. అనకాపల్లి డిపో నుంచి రావికమతం వచ్చే బస్సు మరుపాకలోని మోడల్ స్కూల్‌కు వెళ్లి వచ్చేది. ఈ బస్సు విద్యార్థులకు ఎంతో సౌకర్యవంతంగా ఉండేది. అయితే వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు తెరిచినా ఇప్పటికీ బస్సు తిరగలేదు. దీని వల్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు స్కూల్ నుంచి మూడు కిలో మీటర్ల మేర నడిచి రావికమతం చేరుకుంటున్నారు. ఇలా ఇబ్బందుల దృష్ట్యా గతంలో మాదిరిగా బస్సు నడపాలని వారు కోరుతున్నారు.

### కేజిబివి ప్రవేశాలకు

# 95 దరఖాస్తులు

రోలుగుంట : రోలుగుంటలోని కస్తూర్భా గాంధీ విద్యాలయంలో ప్రవేశానికి 95 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసినట్లు స్పెషల్ ఆఫీసర్ వై.త్రివేణి తెలిపారు. గురువారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వివిధ తరగతుల్లో ఖాళీగా ఉన్న 39 సీట్ల కోసం దరఖాస్తులు ఆహ్వానించామని చెప్పారు. దరఖాస్తుదారుల్లో ఇద్దరు ఏ పాఠశాలలోనూ చదవలేదని, ఆరుగురు డ్రాపౌట్స్, సెమీ అర్పన్స్ ఆరుగురు ఉన్నట్లు గుర్తించామన్నారు.

## 25లోగా విత్తనాలు పంపిణీ

నాతవరం : ఖరీఫ్ రైతులకు ఈ నెల 25వతేదీ లోగా విత్తనాలు పంపిణీ చేస్తామని వ్యవసాయ విస్తరణాధికారి నారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నాలుగు రకాల విత్తనాలు 48 టన్నులు సిద్దంగా ఉన్నాయన్నారు. మిగతా విత్తనాలు రెండు రోజుల్లో వచ్చిన వెంటనే పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు.

### ఎంవిజిఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో

## అంతర్జాతీయ యోగా దినోత్సవం



విజయనగరం : మహారాజా ఇంజనిరింగ్ కళాశాలలో ఎనెఎస్ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగా కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డా.కె.వి.ఎల్.రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా యొక్క గొప్పతనాన్ని, శవాసనం, పవనముక్తాసనం మొదలగు ఆసనాలు చేయడం వలన ఆరోగ్యంగా ఉండడానికి, గుండెజబ్బులు, ఇతర జబ్బులు రాకుండా ఉండడాని ఆసనాలు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమానికి భీమిలి యోగా ట్రస్టు ప్రొఫెసర్ సి.హెచ్.శ్రీకృష్ణ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ మాట్లాడుతూ శ్వాసను క్రమబద్దీకరించడం, ద్యానం మనసును గాడి తప్పకుండా చూస్తూ ఆలోచనలు నిలకడగా సాగేలా, ఏకగ్రత సాధించేలా చేస్తాయన్నారు.యోగా చేయడం వలన మనిషి మానసికంగా, శారీరకంగా దృడంగా ఉంటారని అన్నారు. కళాశాల డీన్ డా.రవీంధ్రనాధ్ మాట్లాడుతూ యోగా సధన చేయడం వలన ప్రతీ ఒక్కరికి మంచి ఆరోగ్యం చేకూరుతుందని, మానసికంగా ఉల్లాసంగా ప్రతీ పనిని విజయవంతంగా చేయగలుగుతామని వ ఇద్యార్థులు ఈ విషయాన్ని నేర్చుకుని ప్రతీ ఒక్కరూ యోగా సాధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ కార్యనిర్వాహణాధికారి డా.బి.సర్వారావు, కళాశాల మానసిక శాస్త్ర అధ్యాపకురాలు డా.కె.సునీత, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ యోగా దినోత్సవం



భీమునిపట్నం : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గురువారం క్రిష్ణాకోలని లో వున్న యోగాశ్రమంలో సంస్థ నిర్వాహకులు సి.హెచ్. వెంకటరమణ ఆధ్వర్యంలో యోగాసనాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో యోగాభ్యసనం శిక్షణ నేర్చుకున్న శిక్షకులు యోగా విన్యాసాలు చేసారు. చిన్న పిల్లలు నుంచి పెద్దవాళ్ళు కూడా ఈ కార్యక్రమంలో సుమారు నూట యాభైమంది పాల్గొన్నారు.

## సింహాచలం దేవస్థానం భోజన వసతి గృహానికి ఆర్థిక సహాయం



విజయనగరం : విజయనగరం పార్లమెంటు సభ్యులు పూసపాటి అశోక్‌గజపతిరాజు జన్మదినోత్సవాన్ని (26.06.2018) పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ నాయకుడు ఆర్‌విఎస్‌కెకె రంగారావు (బేబినాయన) శ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామివారి విద్యార్థుల భోజన వసతిగృహానికి 68వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అశోక్ గజపతిరాజు చేతుల మీదుగా అందజేశారు. ఈ మొత్తాన్ని వసతిగృహంలో సౌకర్యాల కల్పనకు ఖర్చుచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ శోభాస్వాతిరాణి, మాజీమున్సిపల్ చైర్మన్ సునీల గజపతిరాజు, స్థానిక జడ్పీటీసీ తుంపల్లి రమణ, చంటిరాజు తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ కమిషనర్‌గా దుర్గాప్రసాద్



భీమునిపట్నం : శ్రీకాకుళం లో డి.డి.సి.బి లో ఓ ఎస్ డి గా విధులు నిర్వహిస్తున్న పి.దుర్గా ప్రసాద్ భీమిలి జోనల్ కమిషనర్‌గా బదిలీ పై వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న కమిషనర్ బి.సన్యాసి నాయుడుకు జోనే 1 మధురవాడకు బదిలీ పై వెళ్ళారు.

### అర్హులైన వారికి రుణాలు

# మంజూరు చేయాలి

భీమునిపట్నం : స్వయం ఉపాధి తో యువత జీవించడానికి రుణాలు మంజూరు చేయాలని తగరపువలస జోన్ టి.డి.పి అధ్యక్షులు కొప్పులరమేష్ అన్నారు. స్థానిక అంబేద్కర్ సామాజిక భవనం లో బిసి,ఎస్సీ, మైనారిటీ, కాపు,ఈబీసి వర్గాల లబ్ధిదారులకు మౌఖిక పరీక్షలు నిర్వహించారు.యూసీడి అధికారి బి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు పాల్గొన్నారు. 236 లబ్ధిదారులకు ఇంటర్వ్యూ లు నిర్వహించారు. ఇంకా ఈకార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవ్వవెంకటరావు, టిడిపి కార్యకర్త మాదాబత్తుల త్రినాథ్, కమ్యూనిటీ ఆర్గనైజర్ పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు 24 పంచాయితీలకు ఇంటర్వ్యూలు

అనంతగిరి : మండలంలోని కాశీపట్నం స్టేట్ బ్యాంకు పరిస్థితి ధిలో గల 1.భీంపోలు.2. గుమ్మకోట. 3.గరుగుబిల్లి. 4.రొంపల్లి. 5.యన్ఆర్ పురం. 6.చిలకలగెడ్డ, 7 కాశీపట్నం.,8.కొత్తూరు పంచాయతీలు ఇదివరకు యస్టీ .బీసీ,యస్సీ దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఇంటర్వ్యూ కు కాశీపట్నం పంచాయతీ ఆఫీసులో ఒరిజినల్సుసర్టిఫికెట్ లతో హాజరవాలని అనంతగిరి ఎమ్పీడీఓ రమేష్ రామన్ తెలిపారు.

మండలంలోని 24 పంచాయతీలకు శుక్రవారం వారి వారి బ్యాంకు పరిధిలో ఇంటర్వ్యూలు జరుపబడునని ఎంపీడీవో తెలిపారు. 19-6-18 న ఆంద్రాబ్యాంక్ అనంతగిరి మండలపరిషత్ కార్యాలయంలో 20-06-18- యూకో బ్యాంకు దేవరాపల్లి లోను 21-06-18-న కించుమండ పంచాయతీ ఆఫీసు లోను 22 -06-18 కాశీపట్నం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వద్ద ఇంటర్వ్యూ లు జరుగునని ఋణముకొరకు ధరఖాస్తు చేసుకున్న అబ్యర్థులు 1. ఆధార్ కార్డు2రేషన్ కార్డు 3.కులదృవీకరణ పత్రం తీసుకుని ఇంటర్వ్యూ కు హాజరవాలని అనంతగిరి ఎంపీడీఓ రమేష్ రామన్ తెలిపారు.

### మారుమూల పంచాయితీలలో

## అరకులోయ శాసనసభ్యులు పర్యటన

అనంతగిరి : మండలం లో గల మారుమూల పంచాయతీ లో శుక్రవారం అరకులోయ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కిడారి సర్వేశ్వరరావు పర్యటించనున్నారు. గ్రామపంచాయతీ పరిధిలో గల ఏమైన సమస్యలు ఉంటే తనదృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కరించే విధంగా కృషిచేస్తానని తెలిపారు ప్రతిగ్రామంలో ప్రభుత్వ పధకాలు అందాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. హిందుస్తాన్ పెట్రోలియం గ్యాస్ (హెచ్ పి ) గ్యాస్ ఉచితంగా ఉజ్వలయోజన పధకంద్వారా అందరకీ అందుబాటులో ఉందని తెలిపారు. ఒక వేంగడ పంచాయతీ లోనే ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమము జరుగుతుందని తెలిపారు ఈపర్యటనలో తెలుగుదేశం పార్టీ నాయకులు అందరూ పాల్గొనాలని శాసనసభ్యులు ప్రభుత్వ పిప్ కిడారిసర్వేశ్వరరావు పర్యటన విజయవంతం చేయాలని మండల తెలుగుదేశం పార్టీ అద్యక్షులు అంటిపర్తి బుజ్జిబాబు కోరారు.

# ఘనంగా యోగా దినోత్సవం



యోగాసనాలు చేస్తున్న దృశ్యం

నర్సీపట్నం : యోగా దినో త్సవాన్ని పురస్కరించుకొని గురు వారం నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో వాకర్స్ క్లబ్ ఆధ్వ ర్యంలో యోగా టీచర్ విజయ నిర్మల ఆధ్వర్యంలో యోగాసనాలు నిర్వహించారు.

వాకర్స్ క్లబ్ సభ్యులు, నింజాస్ అకాడమీ పిల్లలు, స్కేటింగ్ రింగ్ అర్జున్, అకాడమీ ప్రెసిడెంట్ వెలగా నారాయణరావు తదితరులు యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా యోగా టీచర్ విజయ నిర్మల మాట్లాడుతూ రోజు గంటపాటు యోగా చేయడం వల్ల ఆరోగ్యం బాగుంటుందన్నారు. ప్రపంచంలో మొత్తం మీద నేడు యోగా దినోత్సవాన్ని జరుపుకుంటుందన్నారు.

# యోగాతో జీవితంలో నూతనోత్తేజం

### అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పద్మశ్రీ డాక్టర్ కూటికుప్పల సూర్యారావు

విశాఖపట్నం : యోగా భారత ముఖ చిత్రాన్ని మార్చే దిశగా అడుగులు పడుతున్నాయని పద్మశ్రీ డాక్టర్ కూటికుప్పల సూర్యారావు అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మురళీ నగర్ స్పోర్ట్స్ క్లబ్ వద్ద జరిగిన యోగా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ పరిశోధనల ఆధారంగా క్రమశిక్షణతో ప్రతీ రోజూ కనీసం 30 నిమిషాలకు తక్కువ లేకుండా యోగా చేయగలిగితే గుండె సంబంధిత వ్యాధులు,..పక్షవాతం..నరాల బలహీనత లాంటి సమస్యల నుంచి విముక్తి పొందవచ్చన్నారు. అంతేకాకుండా బ్రెస్ట్ క్యాన్సర్.. ఉదర కోశ క్యాన్సర్.. మలద్వార క్యాన్సర్ నివారించవచ్చని వివరించారు. యోగా ద్వారా ప్రాణ వాయువు శరీరానికి చేరి కణజాలు నూతనోత్తేజం పొంది నిరంతరం చైతన్యవంతులై ఉంటారన్నారు. యోగా శిక్షణ పొందిన వ్యక్తులు పాజిటివ్ ధ్రుక్పదంతో జీవనం సాగించినట్టు శాస్త్రీయ ఆధారాలు చెబుతున్నాయని వివరించారు. నిరంతరం యోగా చేసే వ్యక్తులు వృద్యాప్యాన్ని జయించడం,, ఆయుష్షు పెరగటం.. సెక్సు సామర్థ్యం పెరగటం,, సంతానోత్పత్తి వంటి అంశాల్లో ప్రముఖ భూమిక పోషించినట్టు డాక్టర్ కూటికుప్పుల చెప్పారు. ఇటీవల కాలంలో యోగా దినోత్సవం లాంటి ప్రత్యేక సందర్భాల్లోనే కాక ప్రతీ నెలా క్రమం తప్పకుండా యోగాపై ప్రజలకు అవగాహన, శిక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని నిర్వహకులకు సూచించారు.

ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో,, మురికివాడల్లో యోగాపై శిక్షణ కార్యక్రమాలు చేపట్టడం ద్వారా మంచి ఫలితాలు ఉంటాయన్నారు, ఆరో తరగతిలోనే యోగాను పాఠ్యాంశంగా ప్రవేశ పెడితే బాల్యదశ నుంచి ఆరోగ్యాంధ్రప్రదేశ్ వైపు అడుగులు పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మురళీనగర్ స్పోర్ట్స్ క్లబ్ నిర్వహకులు పాల్గొన్నారు.

# 'ద హార్బర్ ఇంటర్నేషనల్ స్కూల్' ప్రారంభం



భీమునిపట్నం : విశాఖ స్మార్ట్ సిటీగా అభివృద్ధి చెందుతున్న నగర శివారు వెల్లంకి బొడ్డపాలెం గ్రామం, ఆనందపురం మండలం దొరతోట రోడ్డు, భీమిలి 'వై' జంక్షన్ వద్ద ' ద హార్బర్ ఇంటర్నేషనల్ స్కూల్' నూతన స్కూల్ ప్రాంగణంను తెలుగు దేశం పార్టీ భీమిలి నియోజకవర్గం ఇన్‌ఛార్జి చిక్కాల విజయబాబు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇతర అతిధిగా భారతీయ స్టేట్‌బ్యాంక్, ఎస్ఎంఇ బ్రాంచి చీఫ్ మేనేజర్ బి.రాజశేఖరం, ఎక్స్ డిసిసిబి ఛైర్మన్ మాజీ ఎమ్మెల్యే స్కూల్ ఛైర్‌పర్సన్ అల్లు భానుమతి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ వై.ఎస్.నాయుడు, డైరెక్టర్ వై.రఘురాజు, పి.ధనుంజయరావు, అధ్యాపక బృందం, శ్రేయోభిలాషులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఈనెల 23న ఒలంపిక్ రన్

విజయనగరం : ఈనెల 23వ తేదీన స్థానిక కోట జంక్షన్ నుండి రాజీవ్ స్టేడియం వరకు ఒలంపిక్ రన్‌ను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు గురాన అయ్యలు తెలియజేశారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రన్‌కు సంబంధించిన టీషర్టులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒలంపిక్ ర్యాలీలో జిల్లాలో క్రీడాకారులు, విద్యార్థులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ ఒలంపిక్ డే ను పురస్కరించుకుని 23వ తేదీన ఉదయం 7గంటలకు కోట జంక్షన్ వద్ద ర్యాలీ ప్రారంభమై మూడులాంతర్లు, ఈ సమావేశంలో కార్యదర్శి సి.హెచ్.వేణుగోపాలరావు,మేకా కాశీవిశ్వేశ్వరరావు, కోరుకొండ బుజ్జి, కనకల ప్రసాద్, తులసీదాస్ పాల్గొన్నారు.

# స్వామి చిల్లర రాజకీయాలు చేస్తున్నారు




విజయనగరం : జిల్లా వైసిపి నాయకుడు కోలగట్ల వీరభద్ర స్వామి చిల్లర రాజకీయాలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు ఆరోపించారు. గురువారం పార్టీకార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంతకాల సేకరణ బ్రిడ్జీ వద్ద వైసిపి ధర్నా శుభసూచకమన్నారు. గతంలో ట్రాఫిక్ ఇబ్బందులను అదిగమించడానికి అదనపు వంతెన నిర్మించాలని కోరుతూ అశోక్ గజపతిరాజు 45వేల మందితో సంతకాలు సేకరించి, సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారన్నారు. అప్పుడు అధికార పక్షంలో ఉన్న ప్రస్తుత జిల్లా కాంగ్రెస్ నేతలు బ్రిడ్జీకోసం సంతకాలు చేయించడాన్ని అవహేళన చేశారన్నారు. అలాంటి నేతలు ఈరోజు వంతెనను వెంటనే ఉపయోగంలోకి తీసుకురావాలని ధర్నా చేయడం హాస్యాస్పందంగా ఉందన్నారు. కేంద్రమంత్రిగా ఉన్న సమయంలో అశోక్ గజపతిరాజు వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన విషయం ప్రజలందరికీ తెలుసునన్నారు. ఇప్పటికైనా చీఫ్ పాలిటిక్స్ మానుకోవాలని వైకాపా నాయకులకు హితవుపలికారు. పాతవంతెన ఐదున్నర మీటర్ల ఎత్తులో ఉందని, కొత్తవంతెన ఏడుమీటర్ల ఎత్తులో కట్టడం జరిగిందన్నారు. పాత వంతెన నుండి కొత్తవంతెనకు వాహనాలు రావడానికి పాతవంతెన రోడ్డును ఎత్తు చేయవలసిన అవసరం ఉందన్నారు. అందుకు గాను 85 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఈ నిర్మాణ పనులు టెండరు ప్రక్రియలో ఉందన్నారు. ప్రస్తుతం రైల్వేశాఖ పనిమాత్రమే పూర్తయ్యిందన్నారు. మిగిలిన శాఖల పని పూర్తయితేగానీ బ్రిడ్జీను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తేవలేమన్న విషయం వైసీపీ నాయకులు గుర్తించకపోవడం దారుణమన్నారు. ఐదు కోట్ల రూపాయలతో అదే ప్రాంతంలో అండర్ బ్రిడ్జీ ఏర్పాటుకు పురపాలక సంఘం ఆమోదం తెలిపిందన్నారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని పక్కకు మార్చడానికి కాంగ్రెస్ పార్టీకి అనుమతి కోరకు లేఖరాయడం జరిగిందన్నారు. అందుకు సమ్మతించిన జిల్లా డిసిసి అధ్యక్షుడు యడ్ల ఆదిరాజుకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే కేంద్రమంత్రిగా అశోక్‌గజపతిరాజు ఉన్నప్పుడు రాజాపులోవ నుండి చెల్లూరు వరకు నాలుగులైన్ల రహదారి విస్తరణకు, చెల్లూరు నుండి గొట్లాం వరకు రింగ్‌రోడ్డు నిర్మాణానికి, అలాగే గొట్లాం నుండి ఒరిస్సా సరిహద్దువరకు రోడ్డు విస్తరణకు ప్రతిపాదనలు పంపించి వాటి ఆమోదానికి కృషి చేశారన్నారు. అలాగే ఆనందపురం నుండి రణస్థలం వరకు ఆరులైన్ల రహదారి విస్తరణకు 1200 కోట్లతో నిధులు మంజూరు చేయడానికి అశోక్ గజపతిరాజు ఎంతగానో కృషి చేశారన్నారు.

అలాగే రణస్థలం నుండి నరసన్నపేట వరకు 1300 కోట్లతో రోడ్ల విస్తరణకు అశోక్ గజపతిరాజు కృషి చేశారన్నారు. ట్రాఫిక్ సమస్యల నియంత్రణ కోసం అశోక్ గజపతిరాజు నిరంతరం ఆలోచనలు చేస్తున్నారన్నారు. అలాంటి వ్యక్తిపై విమర్శలు చేయడం భావ్యంకాదన్నారు. సంతకాలు బ్రిడ్జీ వద్ద వైకాపా ధర్నాకు ఆ పార్టీలో మరోవర్గం మద్దతు తెలియజేయలేదన్నారు. కేవలం స్వామి వర్గీయులు మాత్రమే సదరు కార్యక్రమాల్లో పాల్గొన్నారని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, గ్రాంధాలయ సంస్థ చైర్మన్ బొద్దుల నర్సింగరావు, ఎఎంసి చైర్మన్ సైలాడ త్రినాథ్, రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎన్ఎం రాజు, పట్టణ పార్టీ అధ్యక్షుడు డా.వి.ఎస్.ప్రసాద్, పార్టీ నాయకులు కర్రోతు వెంకటనర్సింగరావు, విజ్జపు ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# అమృత వేలీతో ఆరోగ్య పరిరక్షణ



మొదటి పేజీ తరువాయి :

సాంకేతికత అనుసంధానంతో మారుమూల గ్రామాల్లో సైతం అత్యుత్తమ వైద్య సేవలనందించడమే లక్ష్యంగా పని చేస్తుంధన్నారు. రానున్న రోజుల్లో హెల్త్ డాటా విశ్లేషణతో పలు ఆరోగ్య సమస్యలకు సమాధానం లభిస్తుందన్నారు. ఐ.టి. వినియోగంతో మానసిక రుగ్మతలను ఎదురొంటామన్నారు.

**నూతన ప్రాజెక్టులకు శ్రీకారం..**

రాష్ట్రంలో ప్రస్తుతం అమలు చేస్తున్న ఆరోగ్య పథకాలకు అదనంగా మరికన్ని పథకాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఆన్‌లైన్ ద్వారా సేవలందించేందుకు 40 ఇ-సబ్‌సెంటర్లు, 14 డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ-హెల్త్ మ్యాగజైన్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. గత మూడు రోజుల నుండి విశాఖ నగరంలో జరిగిన హెల్త్‌హాక్‌థాన్, డాటాథాన్‌లో గుర్తించిన ఉత్తమ విధానాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు అందజేశారు.



రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ పూనం మాలకొండయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో అమలు చేస్తున్న పలు వినూత్న సేవలను వివరించారు.

సీఎం చంద్రబాబు చొరవతో రాష్ట్రంలో వినూత్న వైద్య సేవలందించేందుకు వినూత్న విధానాలు అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

వరల్డ్ బ్యాంకు సీనియర్ హెల్త్ స్పెషలిస్ట్ షీనా చట్రా మాట్లాడుతూ అత్యుత్తమ వైద్య సేవలందించడమే ప్రధాన లక్ష్యమన్నారు.

వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రతినిధి పేడెన్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంతో మెరుగైన వైద్య సేనలందిస్తూ ఆంధ్రప్రదేశ్‌ను ముందంజలో ఉంచటమే జరుగుతున్నదని ప్రశంసించారు. ముఖ్యమంత్రి నిర్వహించిన హెల్త్ ఫెస్టివల్‌లో ఏపీ మెడ్‌టెక్ జోన్ ప్రతినిధులతో 10 కంపెనీలతో రూ. 2 వేల కోట్ల విలువైన ఎంఓయూలను కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కంపెనీల మెడికల్ బృందాల ప్రతినిధలు పాల్గొనడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎన్. చినరాజప్ప, రాష్ట్ర మంత్రులు సిహెచ్. అయ్యన్నపాత్రుడు, గంటా శ్రీనివాసరావు, విశాఖ పార్లమెంటు సభ్యుడు కె. హరిబాబు, నీతి అయోగ్ సభ్యులు వినోద్ పాల్, కేంద్ర ఆరోగ్య శాఖ అదనపు సెక్రటరీ అరుణ్ సింఘాల్, యుఎన్‌డిపి నేషనల్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ మనీష్ పంత్, ఆయుష్మాన్ భారత్ సిఇఓ ఇందు భూషణ్, జిహెచ్ ఎంసి కమిషనర్ డా. బి. జనార్ధన్ రెడ్డి, విశాఖ జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య మరియు పునరావాస పర్యాటక సంస్థ చేపడుతున్న అమృతవాలవి ప్రకృతి చికిత్స కేంద్రానికి సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. గురువారం ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా రుషికొండ వద్ద గల సాయిప్రియా రిసార్ట్స్‌లో ఏర్పాటు చేసిన హెల్త్ ఫెస్టివల్‌లో పాల్గొన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మరియు ఆయుష్ సంస్థ సంయుక్తంగా పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ తరహాలో ఏర్పాటు చేస్తున్న అమృత వాలీ పర్యాటకులను ఆకర్షించడంతో పాటు ఆరోగ్య పరిరక్షణకు ప్రకృతి వైద్య చికిత్స, పంచకర్మ,స్పా తదితర చికిత్సలను అందించడం జరుగుతుంది.

ముఖ్యమంత్రి బాల సురక్ష వాహనాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలకు సంబంధించి మొత్తం 34 వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సమన్వయంతో ఆర్‌బిఎస్‌కె (రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమ్) గురువారం ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు అయ్యన్నపాత్రుడు, గంటా శ్రీనివాసరావు, పార్లమెంటు సభ్యుడు కంబంపాటి హరిబాబు, శాసన మండలి సభ్యులు ఎంవివిఎస్ మూర్తి, గాదె శ్రీనివాసులు నాయుడు, శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు, బండారు సత్యనారాయణ మూర్తి, పంచకర్ల రమేష్‌బాబు, కిడారి సర్వేశ్వరరావు, వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వూనం మాలకొండయ్య, ఆయుష్ కమిషనర్ పిఎ శోభ, ఎపిఎంఎస్ఐడిసి ఎండి గోపినాథ్, జిల్లా కలక్టర్ ప్రవీణ్ కుమార్, నగర పోలీస్ కమిషనర్ టి. యోగానంద్ తదితరులు పాల్గొన్నారు.





**విమానాశ్రయంలో సీఎంకు ఘనస్వాగతం**

గురువారం ఒక రోజు పర్యటన నిమిత్తం విశాఖ జిల్లాకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు గురువారం విశాఖపట్నం విమానాశ్రయంలో రాష్ట్ర మంత్రులు, శాసన సభ్యులు, ఉన్నత అధికారులు ఘన స్వాగతం పలికారు. గన్నవరం నుండి ప్రత్యేక విమానంలో వచ్చిన ఆయనకు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్ కిడారి సర్వేశ్వరరావు, శాసనమండలి సభ్యులు ఎంవివిఎస్ మూర్తి, గాదె శ్రీనివాసులు నాయుడు, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, పోలీస్ కమిషనర్ టి. యోగానంద్, వుడా ఉపాధ్యక్షుడు పి. బసంత్ కుమార్, జివిఎంసి కమిషనర్ ఎం. హరినారాయణన్, శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, బండారు సత్యనారాయణ మూర్తి, తదితరులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి రుషికొండ వద్ద గల సాయి ప్రియా రిసార్ట్స్‌లో జరుగుతున్న హెల్త్ ఫెస్టివల్ కార్యక్రమంలో హాజరవడానికి ప్రయాణమయ్యారు.

# చంద్రబాబుతో గంటా భేటీ..

## అధినేతకు సమస్యలన్నీ చెప్పానన్న మంత్రి

విశాఖపట్నం : చంద్రబాబును మంత్రి గంటా శ్రీనివాసరావు కలిశారు. విశాఖలో జరిగిన హెల్త్ ఫెస్టివల్ తర్వాత మంత్రిని సీఎం లంచ్‌కు రమ్మని ఆహ్వానించారట. సాయి ప్రియ రిసార్ట్స్‌లోఇద్దరూ కలిసి భోజనం చేశారట. ఈ సమయంలోనే గంటా తన ఇబ్బందుల్ని అధినేతకు వివరించినట్లు తెలుస్తోంది. లంచ్ మీట్ తర్వాత బయటకు వచ్చిన ఆయన.. మీడియాతో చిట్ చాట్‌గా మాట్లాడారట. కొద్ది రోజులుగా జరుగుతున్న పరిణామాలను చంద్రబాబుకు వివరించానని.. ఆయన అన్నీ సామరస్యంగా విన్నారని చెప్పుకొచ్చారట. తనతో విడిగా మాట్లాడాలని బాబు గంటాకు చెప్పినట్లు సమాచారం.

మంత్రి గంటా ఇటీవల ఓ పొలిటికల్ సర్వే వచ్చినప్పటి నుంచి అలకబూనారు. పార్టీ కార్యక్రమాలతో పాటూ.. కేబినెట్ సమావేశానికి డుమ్మా కొట్టారు. దీంతో ఆయన పార్టీ మారతారని జోరుగా ప్రచారం జరిగింది. గురువారం విశాఖలో సీఎం పర్యటన ఉండటంతో దానికి గంటా వెళతారో లేదోననే అనుమానాలు వ్యక్తమయ్యాయి. దీంతో డిప్యూటీ సీఎం, జిల్లా ఇంఛార్జ్ మంత్రి చినరాజప్పను టీడీపీ పెద్దలు రంగంలోకి దించారు. రాజప్ప జిల్లా ఎమ్మెల్యేలు కొంతమందితో వెళ్లి గంటాను కలిసి బుజ్జగించారు.

గంటాతో భేటీ తర్వాత చినరాజప్ప మాట్లాడారు. గంటా వచ్చే



ఎన్నికల్లో భీమిలి నియోజకవర్గం నుంచే పోటీ చేస్తారని చెప్పారు. ఇటీవల చేసిన సర్వేలో భీమిలిలో గంటాకు ప్రతికూల పరిస్థితులు ఉన్నాయని రావడంతో ఆయన మనస్తాపం చెందారని.. పనిచేసే మంత్రిపై ఇలాంటి సర్వే రావడం దురదృష్టకరమన్నారు. ఆయన పార్టీ మారతారని జరుగుతున్న ప్రచారంలోనూ నిజంలేదని.. సీఎం పర్యటనకు కూడా శ్రీనివాసరావు వస్తున్నారని తెలిపారు. తర్వాత అందరూ కలిసి సీఎంకు ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికి.. తర్వాత జరిగిన హెల్త్ ఫెస్టివల్‌లో కూడా పాల్గొన్నారు.

# వైకాపా ఎంపీల రాజీనామాలు ఆమోదం



దిల్లీ: వైకాపా ఎంపీల రాజీనామాలను లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహజన్ ఆమోదించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వైకాపాకు చెందిన ఐదుగురు ఎంపీలు తమ పదవులకు ఏప్రిల్ 6న రాజీనామాలు చేసిన విషయం తెలిసిందే. పార్లమెంట్ ఉభయ సభలు నిరవధికంగా వాయిదా పడిన తర్వాత ఐదుగురు ఎంపీలు మేకపాటి రాజమోహన్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, వరప్రసాద్, మిథున్ రెడ్డి, అవినాశ్ రెడ్డి తమ రాజీనామా లేఖలతో నేరుగా స్పీకర్ కార్యాలయానికి వెళ్లి సుమిత్రా మహాజన్‌కు సమర్పించారు. అయితే, వాటిపై పునరాలోచించుకోవాలని ఆమె సూచించినప్పటికీ తమ నిర్ణయానికే కట్టుబడి ఉన్నామని వారు స్పష్టంచేశారు. దీంతో మరోసారి ఈ నెల తొలి వారంలో వారితో సమావేశమై రాజీనామాల అంశంపై చర్చించగా వెనక్కి తగ్గేది లేదని ఎంపీలు స్పష్టంచేశారు. వారి నుంచి ధ్రువీకరణ పత్రాలను స్పీకర్ కోరగా.. వాటినీ ఎంపీలు సమర్పించారు. ఆ తర్వాత 10 రోజుల పాటు మూడు దేశాల పర్యటనకు వెళ్లి ఈ నెల 19న భారత్‌కు చేరుకున్న స్పీకర్ సుమిత్రా మహాజన్.. వైకాపా ఎంపీల రాజీనామాల అంశంపై అధికారులతో సంప్రదింపులు జరిపారు. అన్ని సంప్రదింపులు పూర్తయ్యాక వారి రాజీనామాలకు ఆమోద ముద్ర వేశారు. దీనిపై లోక్‌సభ సభాపతి కార్యాలయం బులిటెన్ విడుదల చేసింది. ఐదుగురు ఎంపీల రాజీనామాలు ఈ రోజు నుంచి అమలులోకి రానున్నాయని బులిటెన్‌లో పేర్కొన్నారు.

# గెన్ కో సోలార్ పానల్ తయారీ కేంద్రం ను ప్రారంభించిన సి.ఎం



భీమునిపట్నం : భీమునిపట్నం దగ్గర డెక్కతిపాలెంలో గెన్ కో ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సోలార్ పానల్ తయారీ కంపెనీని ఎ.పి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించడానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెక్కతిపాలెంలో రూ. 20 కోట్లతో 3 ఎకరాల 27 సెంట్ల స్థలంలో సోలార్ కంపెనీ తయారయ్యిందని అన్నారు. గెన్ కో ఉత్పత్తి లక్ష్యం 60 మెగావాట్లని ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఇదే కొత్త సోలార్ సంస్థని అన్నారు. కేంద్రంలో పవర్ మంత్రిత్వ శాఖ 27లక్షల 50 వేలు సోలార్ విద్యుత్ మోటార్లు మంజూరు చేస్తున్నందున పేనల్ అందించలేదు. రూ.20 కోట్లతో భవిష్యత్‌లో ముడిసరుకు తయారు చేయడమే లక్ష్యమని సంస్థ డైరెక్టం గాడు అప్పలనాయుడు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి చినరాజప్ప,రాష్ట్ర మానవవనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు, కలెక్టర్ ప్రవీణ్ కుమార్, మాజీమంత్రి ఆర్‌ఎస్ డిపి అప్పలనర్సింహరాజు, మాజీ చైర్ పర్సన్ గాడు చిన్నికుమారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోరాడ నాగభూషణం, తెలుగు మహిళా అధ్యక్షురాలు కురిమిన లీలావతి, భీమిలి డివిజన్ టీడీపీ ఆధ్యక్షులు గంటానూకరాజు, గాడు వెంకటప్పడు, యరబాల అనీల్ ప్రసాద్, జాహనారా టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 800 మంది దివ్యాంగుల యోగా రికార్డ్?

అహ్మదాబాద్ (గుజరాత్): నాలుగో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని అహ్మదాబాద్‌లో లార్జెస్ట్ సైలెన్స్ యోగా క్లాస్ పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా నలుమూలల నుంచి వచ్చిన సుమారు 800 మంది దివ్యాంగులు పాల్గొన్నారు. దీనిపై సీఎం విజయ్ రూపానీ మాట్లాడుతూ... నాలుగో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచమంతటా జరుపుకొంటున్నారు.ఈ సందర్భంగా మన ప్రాచీన సంప్రదాయాన్ని మరోసారి గుర్తుచేసుకుంటున్నారు. దివ్యాంగులందరూ కలిసి ఈ రోజు తమ యోగాతో గిన్నిస్ రికార్డుకు ప్రయత్నించడం గర్వంగా ఉంది.

వివిధ నగరాల నుంచి వచ్చిన ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో ఇక్కడకు వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దివ్యాంగుల్లో అంధులే ఎక్కువ. అని తెలిపారు.

# చిరంజీవికి కృతజ్ఞతలు

## ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర



హైదరాబాద్: ఎంపీ ల్యాడ్స్ ద్వారా కృష్ణా జిల్లా మచిలీపట్నంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పడిన మాజీ ఎంపీ చిరంజీవికి ఆంధ్రప్రదేశ్ మంత్రి కొల్లు రవీంద్ర కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్‌లోని చిరంజీవి నివాసంలో గురువారం ఆయన్ని కలిశారు. రాజ్యసభ సభ్యునిగా ఉన్న సమయంలో చిరు సహకారంతో మచిలీపట్నంలో రూ.5కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులు వివిధ దశల్లో ఉన్నాయని, ఏడాదిలోగా ఈ పనులన్నింటినీ పూర్తి చేస్తామని రవీంద్ర తెలిపారు. మచిలీపట్నం నియోజకవర్గ ప్రజలు చిరంజీవికి రుణపడి ఉంటారన్నారు. తాను కేటాయించిన నిధులతో ప్రారంభించిన పనులు విజయవంతంగా సాగడం పట్ల చిరంజీవి హర్షం వ్యక్తం చేశారు.

# శ్రీవారి నగలు విషయం టీడీపీకి తెలుసు : పవన్ కల్యాణ్

హైదరాబాద్: తిరుమల శ్రీవారి నగలు మాయ్యాయని, సీబీఐ విచారణ జరపాలని మాజీ ప్రధాన అర్చకుడు రమణ దీక్షితులు ప్రెస్‌మీట్లు పెడుతున్నారు. రాజకీయ నాయకులను కలుస్తున్నారు. ఈ తరుణంలో పవన్ కల్యాణ్ ఆసక్తికర ట్వీట్ పెట్టారు. కొన్నేళ్లక్రితం నగలు పోయాయని అప్పట్లో కాంగ్రెస్ అధికారంలో టీడీపీ ప్రతిపక్షంలో ఉందని ట్వీట్ చేశారు. ఇవన్నీ జరిగినప్పుడు రమణ దీక్షితులే అర్చకులుగా వ్యవహరించారన్నది పవన్ ట్వీట్ల సారాంశం.

తిరుమల శ్రీవారికి చెందిన నగలు అదృశ్యమవడానికి సంబంధించిన కొన్ని వాస్తవాలు తనకు ఎప్పుడో తెలుసని పవన్ కల్యాణ్ ట్వీట్లలో తెలిపారు. కొన్నేళ్ల క్రితమే శ్రీవారికి చెందిన కొన్ని నగలు ప్రత్యేక విమానంలో విదేశాలకు వెళ్లిపోయాన్న విషయాన్ని తనకు ఓ ఐపీఎస్ అధికారి చెప్పినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. అందుకే రమణ దీక్షితులు చేస్తున్న ఆరోపణలు తనకేమీ ఆశ్చర్యం కలిగించలేదన్నారు.

ఈ విషయం అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం నేతలకు కూడా తెలుసని పవన్ కల్యాణ్ ట్వీట్లలో తెలిపారు.

# యోగ సాధనతో శారీరక, మానసిక అదుపు

## విశాఖ జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్



యోగా ప్రారంభోత్సవ సభలో జ్యోతిప్రజ్వలన చేస్తున్న విశాఖ ఎంపీ కె. హరిబాబు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, విశాఖ జిలా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ తదితరులు



చతుర్ధ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ ఎంపీ కె. హరిబాబు వైద్య ఆరోగ్య శాఖ మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, ఏయూ వీసీ జి. నాగేశ్వర రావు, విశాఖ జిలా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ తదితరులు



యోగాసనాలలో భాగంగా
విశాఖ జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్



4వ అంతర్జాతీయ యోగా దినోత్సవాలలో భాగంగా వాల్తేరు డిఆర్ఎం ముకుల్ శరణ్ మాథుర్. కార్యాలయ సిబ్బంది, తదితరులు




సాగర్‌నగర్: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని గురువారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో వందలాది మంది విద్యార్థులు, అధ్యాపకులు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) వలంటీర్లు, ఎన్‌సిసి కేడెట్లు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. విశ్వవిద్యాలయంలోని కోడి రామ్మూర్తి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన యోగా దినోత్సవంలో గీతం స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ యోగా శిక్షకురాలు డాక్టర్ ఝాన్సీ హాజరై వివిధ యోగా ప్రక్రియలపై అవగాహన కలిగించటంతో పాటు విద్యార్ధులతో, అధ్యాపకులతో యోగాసనాలను చేయించారు. ఈ సందర్భంగా ప్రొ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ శరీరాన్ని, మనస్సును అదుపులో ఉంచడానికి యోగ మార్గం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.గంగాధర ప్రసాద్, డాక్టర్ కె.శిరిష, డాక్టర్ ఉజ్వలా, డాక్టర్ నవ్య తదితరులు పాల్గొన్నారు. గీతం ఆస్పత్రిలో జరిగిన యెగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.





**4వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా తూర్పు నౌకాదళం ఘనంగా ఉత్సవాన్ని నిర్వహించింది. దేశవ్యాప్తంగా 18,00కు పైగా నావికా సిబ్బంది పాల్గొన్నారు.**

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750

# అద్భుతం.. అమోఘం

- సాగర యోగా విన్యాసాలు
- నిరంతర యోగాతో మానసిక ప్రశాంతత

విశాఖపట్నం : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని శివాజీపార్కులో సాగర యోగా సంస్థ నిర్వహించిన యోగాభ్యాసాలు పలువురిని సంభ్రమాశ్చార్యాలతో ముంచెత్తాయి. ఉదయం నుంచి వందలాది మంది ఇక్కడ స్కేటింగ్ పార్కులో చిన్న పెద్ద తేడా లేకుండా యోగాసనాలు వేశారు. శిక్షకులు శివకుమార్, లక్ష్మీప్రసన్నల ఆధ్వర్యంలో పలువురు చిన్నారులు వేసిన యోగాసనాలు ఆద్యంతం ఆశ్చర్యాన్ని కలిగించాయి. ముగింపు కార్యక్రమానికి శ్రీనుబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ప్రతిఏటా జూన్ 21న యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. పలువురి విజేతలకు శ్రీనుబాబు చేతులమీదుగా బహుమతులు అందజేశారు. గౌరవఅతిథిగా బంధన్ బ్యాంకు ద్వారకానగర్ బ్రాంచ్ మేనేజర్ అమరనాథ్ పాల్గొని మాట్లాడుతూ సాగర యోగా సంస్థ నిర్వహించిన ఈ కార్యక్రమం అభినందనీయమన్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా యోగా వేడుకల్లో పాల్గొనడం ఆనందం కలిగించిందన్నారు. భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలకు తమవంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనవారందరీ నిర్వాహకులు అవసరమైన ఏర్పాట్లు చేశారు.















VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

విజయభాను

## సంపాదకీయం

### కుప్పకూలిన ఉమ్మడి ప్రభుత్వాలు

జమ్ముకశ్మీర్ రాష్ట్రంలో పీడీపీ-బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం కుప్పకూలిపోవడంలో ఆశ్చర్యమేమీ లేదు. రెండు విరుద్ధ రాజకీయపక్షాలు కూటమిగా ఏర్పడి ప్రభుత్వాన్ని ఇంతకాలం నడిపించడమే విచిత్రం. మూడేండ్లకు పైగా సాగిన పరిపాలన, ఈ పొత్తు విచ్ఛిన్నమైన తీరు గమనించినప్పుడు, రెండుపక్షాలు స్వప్రయోజనం కోసం సంకీర్ణం ఏర్పాటుకు సిద్ధపడ్డాయని, అదను చూసుకొని తెగతెంపులకు సిద్ధపడ్డాయని తెలిసిపోతుంది. పీడీపీ నాయకురాలు మెహబూబా ముఫ్తీ సెప్టెంబరు లేదా అక్టోబరులో బీజేపీని వదిలించుకోవాలని నిర్ణయించుకున్నారని, ఈలోగా బీజేపీయే ఉపసంహరించుకున్నదని అంటున్నారు. అధికారం కోసం పొత్తు పెట్టుకోవడం, ఎన్నికల సమీపించినప్పుడు, సంకీర్ణం నుంచి బయటకువచ్చి ప్రజల ముందు దుమ్మెత్తిపోసుకోవడం ఇటీవల రాజకీయపక్షాలకు అలవాటుగా మారింది. 2019 లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలోనే బీజేపీ హడావుడిగా సంకీర్ణం నుంచి వైదొలిగిందనేది స్పష్టం. పీడీపీతో పొత్తు మూలంగా జమ్ము లో వ్యతిరేకత వ్యక్తం కాకుండా జాగ్రత్త పడటంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నది. బీజేపీ రాజకీయ స్వభావం, సిద్ధాంతాలు పీడీపీకి ముందుగా తెలువదని కాదు. పీడీపీ రాజకీయం గురించి బీజేపీకి అవగాహన ఉండదని కాదు. అయినా ఏ కారణంగా పొత్తు పెట్టుకున్నట్టు, ఏమి సాధించినట్టు? ఉమ్మడి ఎజెండా రూపొందించుకున్న ఈ పార్టీలు ఆ మేరకే వ్యవహరించలేక పోయాయా? పొత్తు విచ్ఛిన్నం సంగతి ఎట్లా ఉన్నా, మూడేండ్లకు పైగా పాలనా కాలంలో తాము సాధించింది ఏమిటో ప్రజలకు వివరణ ఇచ్చుకోవలసిన బాధ్యత ఈ రెండు రాజకీయపక్షాల మీద ఉన్నది. పీడీపీ, బీజేపీ చిత్తశుద్ధితో వ్యవహరిస్తే, వీరి సంకీర్ణం ఒక హర్షించదగిన ప్రయోగంగా మిగిలిపోయి ఉండేది. అది దీర్ఘకాలికంగా ప్రజల మధ్య సదవగాహనకు దారితీసేది. హిందువు లు ఎక్కువగా ఉండే జమ్ములో ప్రజలు బీజేపీకి ఘన విజయం కట్టబెట్టారు. కశ్మీర్‌లో పీడీపీ పెద్దపార్టీగా అవతరించింది. కశ్మీర్ ప్రజలకు సాంత్వన చర్యలు అవసరమనేది పీడీపీ నేత మెహబూబా ముఫ్తీ వైఖరి. ఈ నేపథ్యంలో కశ్మీర్‌లో పీడీపీ పెద్దపార్టీగా అవతరించింది. మొద ట కొద్దికాలం తన తండ్రి ముఫ్తీ మహమ్మద్ సయీద్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ, ఆయన మరణం తర్వాత మెహబూబా ముఫ్తీ స్వయంగా పగ్గాలు చేపట్టారు. బీజేపీ, పీడీపీ విరుద్ధ భావజాలాలు గల పార్టీలు ఏకతాటిపైకి వచ్చినందువల్ల పరిపాలనలోని కష్టసుఖాలు వాటికి ఉమ్మడి అనుభవంగా మారుతుందనీ, రెండింటి మధ్య అవగాహన పెరుగుతుందని ఒక అభిప్రాయం ఉండేది. రెండు పార్టీలు పరిణతితో వ్యవహరించి కశ్మీర్ పరిష్కారాన్ని సాధి స్తే, లోయలో శాశ్వతంగా శాంతి నెలకొనేది. కానీ ఆ విధంగా సదవగాహన కోసం ప్రయత్నించకుండా, ఎన్నికల ముందు ఎట్లయితే తమ అనుకూల సామాజిక వర్గాల మెప్పు కోసం ప్రయత్నించాయో, అధికారం చేపట్టిన తర్వాత కూడా అవే రాజకీయాలను ఎంచుకున్నాయి. ఎన్నికలు సమీపించగానే కాడెత్తేసి ప్రజల ముం దుకుపోవడం రెండుపార్టీల నైతిక పతనాన్ని సూచిస్తున్నది. సంకీర్ణ ప్రభుత్వ పతనానికి తక్షణ కారణాలను, సైద్ధాంతిక వైరుధ్యాలను కారణంగా చూపుతున్నారు. సైద్ధాంతికంగా భిన్నాభిప్రాయాలు కొత్తగా వచ్చినయి కాదు. కానీ తక్షణ ఘటనల పట్ల వాటి వైఖరి బాధ్యతాయుతంగా లేదు. ఉదాహరణకు కథువా దుర్ఘటన పట్ల రెండు పార్టీలు ఏకాభిప్రాయంతో లేవు. వాస్తవ పరిస్థితిని చిత్తశు ద్ధితో అధ్యయనంచేసి, ధర్మం పక్షం వహించ డం రాజకీయపక్షాల బాధ్యత కాదా? ఈ ఘటనపై మతపరమైన కేంద్రీకరణ జరుగడం ఎంత దారుణం! పైకి ఏమి చెప్పినా, ఈ ఘటన రెండుపక్షాలలో వైరుధ్యాలను బయటపెట్టింది. కాల్పు ల విరమణ సందర్భంగా ఘటనలు కూడా విభేదాలను పెంచాయని అంటున్నారు. ఇటువంటి సందర్భంలోనే కదా రెండు పార్టీలు సంయమనంతో వ్యవహరించాల్సింది. మూడేండ్లకు పైగా అధికారంలో ఉన్నప్పు డు బీజేపీ జమ్ములోని తమ అనుకూల వర్గాలకు కశ్మీరీల మనోగతం, శాంతి ఆవశ్యకత, పరిష్కార సాధనామార్గాలు మొదలైన అంశాల్లో నచ్చచెప్పవలసింది. పీడీపీ ద్వారా కశ్మీరీల అభిప్రాయాలను ప్రభావితం చేయాల్సింది. కేంద్రం సహకారంతో పరిష్కారం దిశగా అడుగులు వేయాల్సింది. ఇదే రీతిలో పీడీపీ కశ్మీరీలలో శాంతి నెలకొల్పవలిసిన అవసరాన్ని అర్థం చేయించాల్సింది. కేంద్రంలోని పార్టీ సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ వారి ఆలోచనాసరళిలో మార్పు తేవాల్సింది. అది సాధ్యం కాకపోతే మూడేండ్ల పాటు అధికారం పీఠంపై ఎందుకు కూర్చున్నట్టు?



4వ అంతర్జాతీయ మెగా యోగా దినోత్సవం సందర్భంగా ఈ నెల 23 వరకు బ్యాంక్ఆఫ్ బరోడా నిర్వహిస్తోంది. ఆంధ్ర విశ్వవిద్యాలయం హిందీ విభాగపు కాన్ఫరెన్స్ హాల్‌లో క్యాంపు జరుగుతుంది. యోగాతో పలు ప్రయోజనాలున్నాయని బ్యాంక్ఆఫ్ బరోడా రీజనల్ హెడ్ శేషగిరి రావు తెలిపారు. యోగా కార్యక్రమంలో పలువురు బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

## కారు వాడకంపై హెచ్‌డీకే సంచలన నిర్ణయం



బెంగళూరు : కర్ణాటక ముఖ్యమంత్రి హెచ్ డీ కుమార స్వామి పొదుపు చర్యలను కఠినంగా పాటిస్తున్నారు. ప్రభుత్వ ధనాన్ని ఖర్చు చేసే విషయంలో చాలా ఆలోచిస్తున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటే ప్రజా ధనాన్ని పొదుపుగా ఖర్చు చేయాలని ప్రభుత్వ అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలకు చెప్తున్నారు. విమాన ప్రయాణాల కోసం కూడా తక్కువ ఖర్చయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని సలహా ఇస్తున్నారు. కొత్త కార్లు కొనొద్దని, కార్యాలయాలు, ఇళ్ళలో ఆధునికీకరణ పనులు చేయించవద్దని చెప్తున్నారు.

ముఖ్యమంత్రిగా ప్రభుత్వ బంగళాలో నివసించే అవకాశం ఉన్నప్పటికీ దానిని కూడా కుమార స్వామి వదులుకున్నారు. ప్రభుత్వ కారును కూడా వద్దన్నారు. తన సొంత కారునే వాడుతున్నారు. దీంతో ఆయన తీరును ప్రజలు ఆసక్తిగా గమనిస్తున్నారు. ఆయన రేంజ్ రోవర్ కారును వాడుతున్నారు. దీని ఖరీదు రూ.1.5 కోట్లు. దీనిలో ఆయనకు తగిన విధంగా ప్రత్యేక ఏర్పాట్లు ఉన్నాయి. ప్రస్తుతం కుమార స్వామి రైతు రుణాల మాఫీపై దృష్టి సారించారని ప్రభుత్వ అధికారి ఒకరు చెప్పారు. వ్యవసాయ రుణాల మాఫీకి రూ.50 వేల కోట్లు అవసరమవుతాయన్నారు. అందుకే ప్రతి చిన్న విషయాన్నీ దృష్టిలో ఉంచుకుని పొదుపు చర్యలు పాటించాలని సీఎం కోరినట్లు తెలిపారు.

## టీమిండియాలో ఫుట్‌బాల్ ఎవరు చెత్తగా ఆడతారు?

దిల్లీ: ప్రపంచవ్యాప్తంగా ఫుట్‌బాల్ ప్రపంచకప్ ఫీవర్ నడుస్తోంది. భారత క్రికెట్ జట్టు ఆటగాళ్లు తమ ప్రాక్టీస్ సెషన్స్‌లో ఎక్కువగా ఫుట్‌బాల్ ఆడుతూ ఉంటే మనం చాలా సార్లు చూశాం. అంతేకాదు ఏటా బాలీవుడ్ తారలతో కలిసి టీమిండియా క్రికెటర్లు ఓ ఛారిటీ మ్యాచ్ కూడా ఆడతారు.

ఇంతకీ టీమిండియా ఎవరు ఫుట్‌బాల్ బాగా ఆడతారు.. ఎవరికి ఆడటం సరిగ్గా రాదు అన్నది మనకు సరిగా తెలియదు. ఇదే ప్రశ్నల్ని సిక్సర్ల హీరో యువరాజ్ సింగ్‌ను అడిగితే ఏం చెప్పాడో ఇప్పుడు తెలుసుకుందాం. ఇటీవల యువీ ఓ వెబ్ షోలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా టీమిండియాలో ఏ ఆటగాడు ఫుట్‌బాల్ బాగా ఆడతాడు, ఎవరు సరిగ్గా ఆడరు అని అడిగారు. దీనికి యువీ జట్టు మొత్తంలో విరాట్ కోహ్లీ చాలా బాగా ఆడతాడు. ఫుట్‌బాల్ క్రీడ గురించి అతనికి తెలిసినంత జట్టులోని మిగతా ఏ క్రికెటర్‌కు తెలియదనే అనుకుంటున్నాను. కానీ, పాపం కోహ్లీ ఎప్పుడూ గోల్ కొట్టడంలో విజయం సాధించలేదు. ధోనీ కూడా బాగా ఆడతాడు. ఇక జట్టులో ఫుట్‌బాల్ చెత్తగా ఆడేది ఎవరంటే రోహిత్ శర్మ. బంతని పాస్ చేస్తాడు అంతే. అతను ఎక్కడ నిల్చున్నాడో అక్కడ నుంచి కదలను కూడా కదలడు. ఏమీ చేయడు అని యువీ నవ్వుతూ బదులిచ్చాడు.

## రెండోరోజుకు చేరిన సీఎం రమేశ్ దీక్ష



కడప: కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ సాధన కోసం రాజ్యసభ సభ్యుడు సీఎం రమేశ్, ఎమ్మెల్సీ బీటెక్ రవి చేపట్టిన ఆమరణ నిరాహారదీక్ష రెండో రోజూ కొనసాగుతోంది. మొదటి రోజు భారీ సంఖ్యలో ప్రజలు, వివిధ వర్గాలు, రాజకీయ పార్టీలు వీరి దీక్షకు సంఘీభావం ప్రకటించారు. ఇవాళ కూడా వివిధ విద్యార్థి సంఘాలు, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, తెలంగాణ నుంచి వచ్చిన కొందరు ప్రజాసంఘాల నాయకులు సీఎం రమేశ్‌కు మద్దతు తెలిపారు. ఉక్కు దీక్షలు 350 రోజులకు చేరుకున్న సందర్భంగా ఆర్పీపీ కార్యకర్తలు సీఎం రమేశ్ చేపట్టిన దీక్షలకు సంఘీభావం ప్రకటించారు. రేపటి నుంచి పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు దీక్షాస్థలికి చేరుకుని మద్దతు తెలుపుతారని తెదేపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అధికార పార్టీ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు తమ పార్టీ నుంచి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ఆర్పీపీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి తెలిపారు. పలువురు జాతీయ నాయకులు సీఎం రమేశ్‌కు ఫోన్లు చేసి సంఘీభావం ప్రకటించారు.

## సమయం

### 'తాత్విక జ్ఞానం'

నన్ను నేను అనుకున్నావా!
నేనై పుట్టాలని
నరజన్మమై ఎత్తాలని
అదీ! నీ కడుపులో పుట్టాలని
లేదే! లేదే! లేదే!
పోనీ! పోనీ! పోనీ!
నీకు నీవు అనుకున్నావా!
నేనై నీ కడుపులో పుట్టాలని
లేదే! లేదే! లేదే!
పోనీ! పోనీ! పోనీ!
ఈ కల్పన - విధి కల్పన
ఎక్కడ జరిగిందో!
తెల్పుకోవాలని ఉంది - తెలియకున్నది ...॥నన్ను॥
క్రిందటి జన్మమేదో! తెలియదు
చచ్చేకా! వచ్చే జన్మమేదో! తెలియదు
నీదేదో! తెలియదు-
నాదేదో! తెలియదు-
మనిషిగ పుట్టావు-
మనిషిని పుట్టించావు
నన్నెవడ్రా - నిన్ను పుట్టించమన్నాడంటే;
నీ కేవడ్రా పుట్టమన్నాడన్నావు!
నీవ్వు కాకపోతే! ఇంకొక్కడు పుట్టె వాడన్నావు
నీవే గదా! విత్తనం వేసావంటే;
ఆత్మ నాది కాదన్నావు
నిన్ను పంపించేవాడ్ని అడుగన్నావు
ఈ కల్పన - విధి కల్పన
ఎక్కడ జరిగిందో!
తెల్పుకోవాలని ఉంది - తెలియకున్నది... ॥నన్ను॥
నా ప్రయత్నంలో - నా ప్రయాణంలో
నీ వెవరివో! బంధం ఏర్పర్చుకున్నావు
నేను చేసే ప్రతిమలో ఆత్మగ దీపమై వెలిగావు
నీ వెలుగు ఎన్నాళ్లు! నా ప్రతిమలో!
నా ప్రతిమ బూడిదగా!
నీ దీపం చీకటిగా!
ఎవరికి వారిగా విడిపోయేది ఏనాడో!
తాత్వీక జ్ఞానం చెప్పావు
ఈ కల్పన - విధి కల్పన
ఎక్కడ జరిగిందో!
తెల్పుకోవాలని ఉంది - తెలియకున్నది... ॥నన్ను॥

...కవితా రచన
యల్.సిద్ధూ
సెల్ నెం: 7702977293

## పంచాంగం

మాసం : నిజ జ్యేష్ట ; తిథి : నవమి ఉ.6.54; చిత్త తె.5.24; మ.వ.1.27ల 3.03. | శుక్రవారం 22-06-2018

**మేషం** : వాహనం నడుపుటలో మెలకువ అవసరం.ఉద్యోగస్తులు ఒత్తిళ్ళు, ప్రలోభాలకు దూరంగా ఉండటం మంచిది. **వృషభం** : ఆత్మీయులకు విలువైన బహుమతులు అందిస్తారు. ఉద్యోగస్తులు ఎదురుచూస్తున్న ప్రమోషన్ అందుకుంటారు. **మిథునం** : గతంలో విడిపోయిన భార్యాభర్తలు తిరిగీ కలిసే అవకాశం ఉంది. నిత్యావసర వస్తు స్టాకిస్టులకు లాభదాయకం. **కర్కాటకం** : కార్మికులకు, ప్రైవేటు సంస్థలందు పనిచేసే క్రింది ఉద్యోగస్తులకు తగిన గుర్తింపు లభిస్తుంది. **సింహం** : కుటుంబంలో ఒకరి ధోరణి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. నూతన వ్యాపారాలు ప్రారంభించేందుకు అనువైన సమయం. కోర్టు వ్యవహారాలు వాయిదా పడుట మంచిది. **కన్య** : ఇతరులను అతిగా విశ్వసించటం వల్ల నష్టపోయే ప్రమాదం ఉంది జాగ్రత్త వహించండి. **తుల** :కొన్ని ముఖ్యమైన విషయాల్లో పట్టువిడుపు ధోరణితో వ్యవహరించటం మంచిది. వైద్యులకు ఒత్తిడి, ఇంజనీరింగ్‌లకు సంతృప్తి, ప్లీడర్లకు చికాకులు తప్పవు. మీ శత్రువులే మీకు మిత్రులై సహాయ, సహకారాలను అందిస్తారు. **వృశ్చికం** : ప్రయాణాలు, ఇతర కార్యక్రమాలు వాయిదా పడతాయి. నిరుద్యోగులు ఉద్యోగాలకై చేయు ప్రయత్నాలు ఆశాజనకంగా సాగుతాయి. **ధనుస్సు** : స్త్రీలకు అలం కరణలు, విలాస వస్తువుల మీద మక్కువ పెరుగుతుంది. ఉద్యోగస్తులు తోటివారి నుండి ఆహ్వానాలు అందుకుంటారు. **మకరం** : ఒక విషయంలో మీ జీవిత భాగస్వామి సలహా పాటించటంవల్ల కలసి రాగలదు. ఉపాధి పథకాల దిశగా నిరుద్యోగుల ఆలోచనలు ఉంటాయి. **కుంభం** :ఉద్యోగస్తులు అధికారులతో ఏకీభవించలేరు. ఏజెంట్లకు, బ్రోకర్లకు పురోభివృద్ధి. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్ల విషయంలో ప్రతికూలతలు, చికాకులు ఎదురవుతాయి. ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల్లోని వారి శ్రమకు తగిన ప్రతిఫలం కానరాదు. **మీనం** : క్రయ విక్రయాలు సామాన్యం. కొత్త కొత్త వ్యాపార రంగాలపట్ల ఆసక్తి పెరుగు తుంది. ముఖ్యుల గురించి ధనం వెచ్చిస్తారు.

# నర్మదా, సోన్ నదుల జన్మస్థలం అమర్‌కంటక్

## సంకీర్తన



మధ్య ప్రదేశ్ రాష్ట్రాన్ని సుభిక్షం చేస్తున్న పవిత్ర జీవ నది నర్మదా. నర్మదాతో పాటుగా సోన్ నదుల జన్మస్థలం అమర్‌కంటక్. ఉత్తర భారతాన్ని దక్షిణాది విడగొడుతున్న పర్వత సానువైన వింధ్యలోని ప్రాంతం అమర్‌కంటక్. హిందువులు పవిత్ర క్షేత్రంగా పేర్కొనే దానిలో అమర్‌కంటక్ ఒకటి. అన్ని నదులు కంటే భిన్నంగా తూర్పు నుంచి పడమరకు ప్రవహించే అతిపెద్ద నదుల్లో ఒకటి నర్మదా. ఇక్కడే ఉద్భవించిన సోన్ నది మాత్రం తూర్పు ముఖంగా ప్రవహిస్తుంది. అడవుల మధ్య ఉన్న ప్రాంతం కావడంతో పచ్చదనంతో కళకళలాడుతుంది అమర్‌కంటక్. మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్‌ల మీదగా 1,312 కి.మీ. మేర ప్రవహించి అరేబియా సముద్రంలో సంగమిస్తుంది. నర్మదా సంగమ ప్రాంతం గుజరాత్‌లోని భారూచ్‌కు 50 కి.మీ. దూరంలో ఉంది. మనదేశంలో ఐదో అతిపెద్ద నది నర్మదా. దేశంలోని అన్ని నదులు తూర్పు వైపుకు ప్రవహిస్తుంటే నర్మదా, తపతి, మాహిలు మాత్రం పడమర దిశగా ముందుకు సాగుతాయి. నర్మదా నది వల్ల ఎక్కువ లబ్ది పొందేది మధ్య ప్రదేశ్. నర్మదకు 41 ఉపనదులు ఉన్నాయి. సాత్పూరా పర్వత శ్రేణిలో జన్మించినవి 22 నదులు కాగా, మిగిలిన 19 నదులు వింధ్య లోవి. భారతదేశం లోని పవిత్ర పంచ జీవ నదుల్లో నర్మద ఒకటి. మిగిలినవి గంగా, యమునా, గోదావరి, కావేరి. విష్ణు పాదోద్భవి అయిన పవిత్ర గంగానదిలో ప్రతి ఏడాది కోట్లాది జీవరాశులు స్నానం చేయటంవల్ల అపరిశుభ్రం అవుతుంది. గంగా మాత తిరిగి పవిత్రంగా మారాలంటే నర్మదలో స్నానం చేయమని పరమ శివుడు ఆమెను ఆదేశించాడు. నర్మదా నది పవిత్రత, ప్రాముఖ్యత గురించి రామాయణం, మహాభారతాలతో పాటుగా వాయు, స్కంధ పురాణాల్లో వివరించారు.

**ప్రముఖ పుణ్యక్షేత్రాలు**

**అమర్‌కంటక్**

నర్మదా నది జన్మించిన ప్రాంతం అమర్‌కంటక్. వింధ్యా-సాత్పూరా పర్వత శ్రేణులను కలిపే మైకాల్ పర్వతాల్లోని ప్రాంతం అమర్‌కంటక్. ఈ ప్రాంతం సముద్రమట్టానికి 1067 మీటర్లు ఎత్తున ఉంది. ఇక్కడ ఉన్నటువంటి నర్మదా నది దేవాలయాన్ని నాగపూర్ భోన్స్‌లే రాజులు నిర్మించారు. బాఘేల్, కల్చూరీ వంశ రాజులు అమర్‌కంటక్‌లో అనేక దేవాలయాలు నిర్మించారు.

**ఓంకారేశ్వర్**

ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటి ఓంకారేశ్వర్. ఇక్కడ వెలసిన శివుడు పేరు ఓంకారేశ్వరుడు.

**మహేశ్వర్**

దక్షిణ అవంతి రాజ్య పరిధిలోని ప్రాంతం మహిషసతి. మహాభారతం, రామాయణంలలో దీని గురించి ప్రస్తావన ఉంది. ఇక్కడి దేవుడి పేరు మహేశ్వరుడు. మహిషసతిని ప్రస్తుతం మహేశ్వర్‌గా పిలుస్తున్నారు.

**ఎలా చేరుకోవాలి**

విమాన మార్గం : జబల్‌పూర్ (228 కి.మీ.), రాయ్‌పూర్ (230 కి.మీ.) సమీపంలోని విమానాశ్రయాలు.

రైలు మార్గం : పెండ్రా రోడ్ సమీపంలోని రైల్వే స్టేషన్. అమర్‌కంటక్ నుంచి 42 కి.మీ. దూరంలో ఉంది పెండ్రా రోడ్. కత్ని-బిలాస్‌పూర్ మార్గంలో ఉంది పెండ్రా రైల్వే స్టేషన్.

రహదారి మార్గం : జబల్‌పూర్ (228 కి.మీ.), రాయ్‌పూర్ (230 కి.మీ).